12-03-26 Neti Sakshi 1 (1)_Layout 1 3/13/2026 8:03 AM Page 1


# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

13.03.2026 శుక్రవారం Friday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 232 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## అసెంబ్లీలో ప్రస్తావిస్తా..



ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బు లు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు.

3



2

### త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో

## పోలీస్ శాఖ పాత్ర కీలకం

- దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

### తెలంగాణలో కమర్షియల్

## సిలిండర్ల కొరత

నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు

2

### ఉస్మానియా విశ్వవిద్యాలయం

# తెలంగాణకు ఐకాన్

**1000 కోట్లతో అభివృద్ధికీ రూట్ మ్యాప్**

**నిధులు మంజూరు చేయడం అభినందనీయం**

**ముఖ్యమంత్రికి మంత్రి ఉత్తమ్ ప్రత్యేక ధన్యవాదాలు**



**హైదరాబాద్, మార్చి 12:** ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక ఐకాన్‌గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అటువంటి విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలో ఉండడం మనకెంతో గర్వకారణమని ఆయన చెప్పారు. ఇంతటి పేరెన్నికగన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని తాను కాంక్షిస్తున్నానని ఆయన చెప్పారు.

మిగతా 2 లో

## ఇంధన కొరత లేదు



- తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయి
- లోక్‌సభలో కేంద్రమంత్రి హర్దీప్ పురి సింగ్ ప్రకటన
- ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావనతో గందరగోళం

4



## 16నుంచి ఒంటిపూట బడులు

- విద్యాశాఖ ఉత్తర్వుల జారీ

02

## గెలిచే వరకే..



ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతినిధులేనని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు.

3



# పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

### మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి

- హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం

2

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు.

# మోదీజీ.. ఎల్‌పీజీ!


**గ్యాస్ కొరతపై పార్లమెంటు దద్దరిల్లింది**

**మకరద్వారం వద్ద విపక్ష ఎంపీల ప్రదర్శన**

**పొయ్యిలు ప్రదర్శించి వినూత్న నిరసన**

4



## 14 నుంచి పదో తరగతి పరీక్షలు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
- ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

03



# అంగీకరించాల్సిందే

### అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం

- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు


పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి.

మిగతా 4 లో

## పెరుగుతున్న ఎండల తీవ్రత

- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

02



2 www.netisakshi.com
నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI | వాస్తవాలే వార్తలుగా..
కరీంనగర్
శుక్రవారం 13 మార్చి 2026



# కోకాపేటలో అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్

## లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

## హాజరైన సినీ, రాజకీయ దిగ్గజనేతలు

**హైదరాబాద్,మార్చి12:** హైదరాబాద్ కోకాపేటలోని 'అల్లు సినిమాస్' మల్టీప్లెక్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్యమంత్రికి నటుడు అల్లు అర్జున్ స్వాగతం పలికారు. మల్టీప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన అల్లు రామలింగయ్య విగ్రహానికి సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాళులర్పించారు. 'అల్లు సినిమాస్'లోని ఏర్పాట్లను అల్లు అరవింద్, అల్లు అర్జున్ వివరించారు. అనంతరం డాల్బీ స్క్రీన్‌లో ప్రదర్శించిన పలు ప్రచార చిత్రాలను వీక్షించారు. ఈ ఈవెంట్‌లో దర్శకులు రాఘవేంద్రరావు, బోయపాటి శ్రీను, క్రిష్, నందినిరెడ్డి, పలువురు నిర్మాతలు, నటీనటులు పాల్గొన్నారు. 'అల్లు సినిమాస్'లో నాలుగు స్క్రీన్లు ఉండగా.. స్క్రీన్-1లో డాల్బీ విజన్ సౌలభ్యం ఉంది. ఇది ఆసియాలోనే అతి పెద్దదిగా 75 అడుగులు ఉంటుంది. ఉగాది సందర్భంగా ఈ మల్టీప్లెక్స్‌లో సినిమాలు ప్రదర్శన ప్రారంభం కానుంది. శుక్రవారం నుంచి 'బుక్ మై షో' వేదికగా బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి. 'ధురంధర్: ది రివెంజ్' మూవీ ప్రీమియర్స్‌తో ప్రేక్షకులకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.అంతకుముందు గురువారం సాయంత్రం ఈ వేడుక సినీ, రాజకీయ నాయకుల సమక్షంలో గ్రాండ్ గా జరిగింది.

# 16 నుంచి ఒంటిపూట బడులు

## ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ

**హైదరాబాద్, మార్చి 12:** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12:30 గంటలకు భోజనం వడ్డించిన తర్వాత విద్యార్థులను ఇంటికి పంపిస్తారు. టెన్త్ ఎగ్జామ్స్ జరిగే స్కూళ్లలో షెడ్యూల్ మారుతుంది. అక్కడ మధ్యాహ్నం 1:00 గంట నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా యథావిధిగా ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం.. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉండనున్నాయి. తిరిగి 2026-27 విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానుంది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

## జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

**హైదరాబాద్, మార్చి 12:** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మరింత వేడెక్కిస్తున్నాయి. ఉదయం 8 గంటలకే సూరీడు సుర్రుమంటున్నాడు. రాయలసీమ, గోదావరి జిల్లాల్లో ఎండలు తీవ్రం అవుతున్నాయి. తెలంగాణతో పాటు హైదరాబాద్ నగరంలో కూడా ఎండలు దంచికొడుతున్నాయి. భానుడి భగభగలతో నగర ప్రజలు విలవిల్లాడుతున్నారు. ప్రస్తుతం 40-42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే.. ముందు ముందు పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిన్నపిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, బయటికి రాకుండా చూసుకోవాలి. రోజుకు తప్పని సరిగా నాలుగు లీటర్ల నీరు తాగితే డీహైడ్రేషన్ నుంచి బయట పడవచ్చు. పిల్లలపై ఎండ ప్రభావం పడకుండా పలుచని నూలు వస్త్రాలు ధరింపజేయాలి.ఉదయం 9 గంటలకే ఎండ వేడిమి అధికం కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. అతి ముఖ్యమైన పని ఉంటేనే బయటకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఎండల నుంచి రక్షణ పొందేందుకు కొన్ని జాగ్రత్తలు పాటించాలి వైద్యులు సూచిస్తున్నారు. ఈ ఎండాకాలంలో మనుషులతో పాటు, పశవులకు కూడా ఆరోగ్య చర్యలు అవసరమని సూచిస్తున్నారు. ఎండను తాళలేక కొందరు ఎక్కువ సార్లు స్నానం చేయడం మంచిది కాదు. శరీరం బలహీనపడుతుంది. ఒక్కోసారి శరీరం ఉష్ణోగ్రతలు ఉండాల్సిన దానికంటే దిగువకు పడిపోతాయి. దీంతో స్పృహకోల్పోవడం, ఒక్కోసారి ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డీహైడ్రేషన్‌కు గురికుండా ఉండేందుకు ఎక్కువ సార్లు నీరు తాగాలి. బయటకు వెళ్లేవారు వెంట మంచి నీరు తీసుకెళ్లాలంటున్నారు. దాహార్తిని తీర్చేందుకు పండ్ల రసాలు, కొబ్బరినీళు ,, శీతల పానీయాలు తాగడం ఆరోగ్యానికి మంచిది. వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ముఖ్యమైన పనులపై బయటికి వెళ్లేవారు తప్పని సరిగా తలకు టోపీ పెట్టుకోవాలని, గొడుగు వేసుకొని వెళ్లాలని, పాదరక్షలు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.

# చిరంజీవికి ఆహ్వానం




**హైదరాబాద్,మార్చి12:** తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుకల్లో పాల్గొనాల్సిందిగా మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజు, మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక కోరారు. అలాగే గద్దర్ అవార్డును స్వీకరించాల్సిందిగా అభ్యర్థించారు. గురువారం మెగాస్టార్ చిరంజీవి వీరు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డు' ను స్వీకరించాల్సిందిగా వారు చిరంజీవిని సాదరంగా ఆహ్వానించారు. మార్చి 19, హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా జరగనున్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి విచ్చేసి, ఈ గౌరవాన్ని అందుకోవాలని వారు కోరారు.

# పేదవాడికి మెరుగైన వైద్యం అందాలి

## హైదరాబాద్ మెడికోవర్ ఆస్పత్రి ప్రారంభించిన సిఎం

**హైదరాబాద్, మార్చి 12:** రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. హైదరాబాద్‌లో మెడికవర్ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, పీవీ నరసింహారావుల సరళీకరణ విధానాలు హైదరాబాద్ అభివృద్ధికి బీజం వేశాయి. ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైటెక్ సిటీ పూర్తి కావడంతో నగరం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందింది. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం వాటా ఒక్క హైదరాబాద్‌దే కావడం ఎంతో గర్వకారణం. కరోనా సమయంలో ప్రపంచాన్ని కాపాడిన మూడు వ్యాక్సిన్లు మన జినోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం రాష్ట్రానికి గర్వకారణం' అని అన్నారు.



# ఓయూ తెలంగాణకు ఐకాన్



మొదటి పేజీ తరువాయి

గురువారం ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విభాగంలో ఆయన నిర్మాణ్-26 సాంకేతిక సదస్సును ప్రారంభించారు. సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1917 లో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు.అందుకు కొనసాగింపుగా 1929 లో విశ్వవిద్యాలయం సౌజన్యంతో ప్రారంభం అయిన ఇంజినీరింగ్ కళాశాల యావత్ భారతదేశంలోనే అత్యంత ప్రాశస్త్యమైన కళాశాలలలో ఆరవ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. అంతటి ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం అభివృద్ధికీ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడమే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకంగా 1,000 కోట్లు నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్రలోనే ఇంత పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు.అంతర్జాతీయ స్థాయిలో ఈ విశ్వవిద్యాలయాన్ని తీర్చిదిద్దాలి అన్నదే ప్రభుత్వ సంకల్పం అని అందుకనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించినట్లు ఆయన వెల్లడించారు. విశ్వవిద్యాలయంలో అవసరమైన అధ్యాపకుల భర్తీ విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో చర్చించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇక్కడి నుండి ఎంతో మేధో సంపద ఉత్పత్తి అయిందని ఆ మేధస్సు ప్రపంచ స్థాయిలో అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సిలికాన్ వ్యాలీలో పనిచేస్తున్న మెజారిటీ ఇంజినీర్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండే ఎదిగిన వారు అని,అంతే గాకుండా గల్లీ నుండి డిల్లో స్థాయికి ఎదిగిన నేతలు,క్రీడాకారులు,ఉన్నత పదవులు చేపట్టిన వారి అడుగులు ఇక్కడి నుండే మొదలు అయ్యాయని ఆయన చెప్పారు. అటువంటి విశ్వవిద్యాలయం తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో అగ్రభాగాన నిలుచోవడమే కాకుండా విద్యార్థులు చేసిన త్యాగాలు ఇక్కడ ప్రస్తావనర్హమే అని భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలలో కుడా భాగస్వామ్యం కావాలని ఆయన ఉద్బోధించారు. ఇంజినీరింగ్ విభాగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ తెలంగాణా రాష్ట్ర అభివృద్ధిలో ఇంజినీరింగ్ విభాగం ముఖ్య భూమిక పోషిస్తుందని ఆయన చెప్పారు. నిజాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి భారీ ప్రాజెక్టులతో పాటు ఎస్.ఎల్.బి.సి, దేవాదుల వంటి ఆధునిక ప్రాజెక్టులు ఇంజినీరింగ్ ప్రతిభకు అద్దం పడుతున్నాయన్నారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగము విద్యార్థులకు ప్రాక్టికల్స్ పాఠాలుగా ఉపయోగ పడుతాయని ఆయన చెప్పారు. భవిష్యత్లో స్థిరమైన అభివృద్ధి,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, జలవనరుల సమగ్ర నిర్వహణ తో పాటు చెక్ డ్యామ్ ల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంజినీర్లు ప్రాజెక్టుల నిర్మాణాలకు మాత్రమే పరిమితం కాకుండా వాటి భద్రత,నిర్వహణ బాద్యతలు కుడా ఇంజినీర్లకు ఉంటాయన్నారు. నిర్మాణ్-26 వంటి సాంకేతిక సదస్సులు విద్యార్థులకు పరిశోధన,సృజనాత్మక తాను పెంపొందించే వేదికలని ఆయన చెప్పారు. మన నిర్మాణాలు కేవలము కట్టడాలకే పరిమితము కాకుండా ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు దోహద పడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్బోధించారు.

# త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమి సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

- పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**హైదరాబాద్, మార్చి 12:** 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉంటుంది ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సీసీ కెమెరాల వినియోగాన్ని పెద్ద సంఖ్యలో చేపట్టాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని చిన్న కదలికను సైతం వేను వెంటనే గుర్తించి నిఘాను పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచాలని అందుకు అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. 2047 త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా లక్ష సాధనలో పబ్లిక్, ప్రైవేట్ మోడల్ అనివార్యమని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని పరిశ్రమల శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ ఎకానమీ సమ ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఈ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మైక్రో, స్మాల్, మీడియం ఇండస్ట్రీస్ లను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలనేది ప్రజా ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. రాష్ట్ర నలుమూలలోని యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి తో పాటు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉన్న రంగం అని తెలిపారు. జీసీసీలతో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, ఇదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వ నుంచి ప్రోత్సాహం కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. డాటా సెంటర్లలో ఏఐ వినియోగాన్నిపెద్ద ఎత్తున చేపట్టాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సివి ఆనంద్, శశాంక డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

## నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మార్చి12:** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, చమురు కంపెనీల ప్రతినిధులతో శుక్రవారం సమీక్షిస్తామని మంత్రి ఉత్తమ్ వివరించారు. రాష్ట్రంలో రోజూ ఎన్ని కమర్షియల్ సిలిండర్లు అవసరం, సరఫరా ఏ మేరకు ఉంది, గ్యాస్ కొరతకు గల కారణాలు, అందుకు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలతోపాటు ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టేందుకున్న మార్గాలన్నింటిపై చర్చించనున్నట్లు మంత్రి ఉత్తమ్ వివరించారు. అలాగే పూర్తి వివరాలతో రావాలని ఆయిల్ కంపెనీల ప్రతినిధులతోపాటు అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. పరిస్థితి చేయి దాటి పోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు.రో వైపు.. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య భీకర పోరు కొనసాగుతోంది. దీని ప్రభావంతో దేశవ్యాప్తంగా గ్యాస్, చమురుకు తీవ్ర కొరత ఏర్పడింది. గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని కేంద్రం చెబుతున్నప్పటికీ.. వాస్తవ పరిస్థితి మాత్రం పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణలో వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. దాంతో హోటళ్లు, హాస్టల్స్, మెస్‌లకు అవసరమైన మేర కమర్షియల్ సిలిండర్ల సరఫరా లేకపోవడంతో నగరంలో చాలా ప్రాంతాల్లో అవి మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందుకోసం శుక్రవారం వివిధ శాఖల ఉన్నతాధికారులతో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు.



TGTEL/25/A1737 | NETI SAKSHI



# బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్

## స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం

## తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మార్చి 12:** తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ గురువారం విచారణకు రాగా విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం ఉన్నత న్యాయస్థానం తుది తీర్పు వెలువరించింది . ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు. సింఘ్వీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ వ్యవహారంపై స్పీకర్ ఇప్పటికే తుది నిర్ణయం తీసుకున్నందున విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదని భావించింది. దీంతో కోర్టు విచారణ ముగిసినట్లేనని వెల్లడించింది. స్పీకర్ ఆదేశాలను రెండు రోజుల్లో అధికారికంగా ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఆ తరువాత పిటిషనర్లకు కావాల్సిన డాక్యుమెంట్లను కూడా నాలుగు రోజుల్లో అందజేయాలని సూచించింది. దీంతో 10 మంది ఎమ్మెల్యేలకు సభాపతి క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఈ వ్యవహారంలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఊరట దక్కింది. అయితే పోరాడిన బిఆర్ఎస్‌కు మాత్రం న్యాయం దక్కలేదని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. స్పీకర్ తీర్పుపై ఇప్టపికే బిఆర్ఎస్ తన నిరసన తెలియచేసింది. స్పీకర్ తీర్పును సవాల్ చేస్తామన్న బిజెపికి కూడా ఈ తీర్పుతో ఇక అవకాశం లేనట్లుగానే భావించాలి.

# 14 నుంచి పదోతరగతి పరీక్షలు

## ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి

**హైదరాబాద్, మార్చి 12:** పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో 1,582 సెంటర్లు, ప్రైవేట్ బడుల్లో 1,094 సెంటర్లు ఏర్పాటు చేశారు. ఈ సారి 5,17,727 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. పరీక్షల సందర్భంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. పరీక్ష కేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. తనిఖీలకు వచ్చే అధికారులు సైతం సెల్‌ఫోన్లు తీసుకెళ్లరాదు. వీరు తమ సెల్‌ఫోన్లను గది బయటే పెట్టాల్సి ఉంటుంది. ఎవరొచ్చినా తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకనం కూడా ప్రారంభం అవుతంది. ఈ నెల 14 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగనుండగా, ఏప్రిల్ 1 నుంచి జవాబపత్రాల మూల్యాంకనం జరుగనున్నది.

# యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్

**యాదాద్రి,మార్చి12:** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామి అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామివారి జ్ఞాపికతోపాటు ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అసెంబ్లీలో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు ప్రస్తావిస్తా

- ప్రభుత్వ తీరును ఎండగడతామన్న హరీష్ రావు



**హైదరాబాద్,మార్చి12:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగుల పై ముఖ్యమంత్రి కర్కశంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్‌రావు ఆరోపించారు. ఉద్యోగులకు రావలసిన హక్కులను వేడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం హరీష్ రావును కలిసి వినతి పత్రం అందచేశారు. ప్రభుత్వ తీరు వల్ల బెన్‌ఫిట్లు, పెన్షన్ బకాయిలు రాక మనోవేదనకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని , వందల సంఖ్యలో అనారోగ్యం పాలై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదిలి పెట్టబోమని, రిటైర్డ్ ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ అండగా అంటుందని, అసెంబ్లీ వేదికగా నిలదీస్తామని భరోసా ఇచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించకపోవడానికి కారణం డబ్బులు లేక కాదు. ముఖ్యమంత్రికి మనసు రాక అని పేర్కొన్నారు. మూసీ బ్యూటిఫికేషన్ కోసం లక్షన్నర కోట్లు, ఫ్యూచర్ సిటీ కోసం లక్ష కోట్లు, అందాల పోటీల కోసం వందల కోట్లు, తన సోకుల కోసం నిర్వహించే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు 100 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ కోసం వందల కోట్లు, వివిధ రాష్టాల్లో( వందల కోట్లతో పత్రిక ప్రకటనలు ఇచ్చే రేవంత్ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించక పోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 98 వేల కోట్లకు టెండర్లు పిలిచారని, బడా కాంట్రాక్టర్లకు 40 వేల కోట్లు చెల్లించారని , కానీ ఉద్యోగులకు చెల్లించాల్సిన జీతాలు, బెనిఫిట్స్ కోసం మాత్రం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కమిషన్లు రావు కాబట్టి వీరికి బకాయిలు చెల్లించడం లేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ సమావేశాల్లో సమావేశాల్లో రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు, చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు.

# గెలిచే వరకే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధి

## అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి

## ప్రజాప్రతినిధులకు మంత్రి పొంగులేటి హితవు



**ఖమ్మం,మార్చి12 :** ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకే రాజకీయాలని.. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజలకు మంచి చేసే ప్రజా ప్రతినిధులేనని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక శిక్షణా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.తమ ప్రభుత్వం 6 తేదీ నుంచి 99 రోజుల పాటు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రూపొందించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సర్పంచ్‌గా ఆ వ్యక్తి ఉంటే గ్రామం అభివృద్ధి జరిగిందని చెప్పుకునేలా పని చేయాలని దిశానిర్దేశర చేశారు. అధికారులు కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు వారు ఉన్నప్పుడు మంచి పనులు జరిగాయని ప్రజలు చెప్పుకోవాలన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత, ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత మనపై ఉందని చెప్పుకొచ్చారు. గ్రామ పంచాయతీ వ్యవస్థ వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో నిధులు వచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. మార్చి 31వ తేదీ లోపు అభివృద్ధి పనుల కోసం నిధులు మళ్లీ వస్తాయని.. వచ్చిన నిధులను ప్రణాళికబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడేలాగా వినియోగించాలని మార్గనిర్దేశర చేశారు. సర్పంచ్‌లకు మునుపే ట్రైనింగ్ ఇచ్చారని, వారి విధులు ఏంటి, మీరు ఎలా పని చేయాలనే విషయాలు ఇప్పటికే అర్థమై ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వేసవిలో తాగునీరు సమస్య లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాలని ఆదేశించారు. ఏ గ్రామ పంచాయతీకి అత్యధిక నిధులు వచ్చాయో ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యం అయ్యేలా పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దిశానిర్దేశర చేశారు.

# యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

- హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు నౌక
- క్షేమంగా ముంబై తీరం చేరుకున్నషెన్‌లాంగ్
- ఇరాన్ పరోక్ష మద్దతుతో తొలి నౌక రాక



**ముంబై, మార్చి 12:** పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ ఒక చమురు నౌక హర్మూజ్‌ను దాటి భారత్‌కు చేరుకుంది. ఎటువైపు నుంచి క్షిపణి దూసుకొస్తుందో తెలియని ఘర్షణ వాతావరణంలో జలసంధిని సురక్షితంగా దాటి, ముంబయి పోర్ట్‌కు చేరుకున్న తొలినౌక ఇదే కావడం విశేషం. అయితే హర్మూజ్ నుంచి రావడానికి ఇరాన్ పరోక్షంగా సహకరించిందని సమాచారం. హర్మూజ్ అంతరాయాలతో భారత్‌లో ఇంధన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సమయంలో షెన్‌లాంగ్ విజయవంతంగా దేశానికి చేరడం, మరోవైపు భారత పతాక నౌకలు హర్మూజ్‌నుంచి వెళ్లొచ్చని ఇరాన్ అనుమతిచ్చినట్లు వార్తలు రావడం ఊరటనిస్తోంది. దీనిని నడిపిన కెప్టెన్ కూడా ఇండియనే. లైబీరియా జెండాతో ఉన్న షెన్‌లాంగ్ సూయెజ్‌మాక్స్ చమురు ట్యాంకర్ బుధవారం ముంబయి నౌకాశ్రయానికి చేరుకుంది. మూడు రోజుల క్రితమే అది హర్మూజ్ ను దాటింది. తన ప్రయాణాన్ని ఎవరూ ట్రాక్ చేయకుండా చురుగ్గా వ్యవహరించింది. మార్చి ఒకటిన ఈ ట్యాంకర్ సౌదీ అరేబియా పోర్ట్ వద్ద చమురు లోడ్ చేసుకుంది. మారిటైమ్ ట్రాకింగ్ డేటా ప్రకారం.. దాని సిగ్నల్స్ మార్చి 8న హర్మూజ్‌లో కనిపించాయి. ఆ తర్వాత అది జాడలేకుండా పోయింది. నౌకలోని సిబ్బంది ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ , ట్రాన్స్‌పాండర్లను స్విచ్ఛాఫ్ చేశారని తెలుస్తోంది. ప్రస్తుతం అడుగడుగునా ప్రమాదకరంగా మారిన హర్మూజ్‌లో గుర్తింపు తెలియకుండా సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు. జలసంధిని దాటి ఇండియా దిశగా ప్రయాణిస్తున్నప్పుడు.. అంటే ఒకరోజు తర్వాత మళ్లీ ట్రాకింగ్ సిస్టమ్స్‌లో ఈ షిప్ కనిపించింది. సంక్షోభ సమయాల్లో ప్రత్యర్థులకు చిక్కకుండా ఉండేందుకు అసాధారణ పరిస్థితుల్లో షిప్పింగ్ కంపెనీలు ఈ టెక్నిక్‌ను వాడుతుంటాయి. దీనిని గోయింగ్ డార్క్ గా చెప్తుంటారు. అంతర్జాతీయ సముద్రయాన నిబంధనల ప్రకారం.. భద్రత, రియల్ టైమ్ ట్రాకింగ్ కోసం ఏఐఎస్‌ను ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంచాలి. ఇక, ఇప్పుడు ముంబయికు షెన్‌లాంగ్.. 1,35,335 మెట్రిక్ టన్నుల చమురును మోసుకొచ్చింది. గ్రీస్‌లోని డైనకామ్ ట్యాంకర్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఈ నౌక కార్యకలాపాలు చూస్తోంది. 29 మంది సిబ్బందిలో భారతీయులతో సహా పాకిస్థాన్, ఫిలిప్పీన్స్ జాతీయులు ఉన్నారు. కెప్టెన్ సుక్షాంత్ సింగ్ సింధు భారతీయుడే కావడం విశేషం.

# ఆరులక్షల టన్నలు యూరియా కేటాయించండి

## కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్, మార్చి 12 :** ఈ ఏడాది ఖరీఫ్ కోసం ముందస్తుగా యూరియా నిల్వలు సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది ఈ నేపథ్యంలో రానున్న మూడు నెలలకు.. ఆరు లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఏప్రిల్, మే, జూన్‌కు నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం హైదరాబాద్‌లో వెల్లడించారు. ఖరీఫ్ ప్రారంభానికి రాష్ట్రంలో సుమారు 50 వేల టన్నుల ప్రారంభ నిల్వలు మాత్రమే ఉండే అవకాశం ఉందన్నారు. తెలంగాణలో 70 శాతం పంటలు ఖరీఫ్ సీజన్‌లోనే సాగవుతాయని మంత్రి తుమ్మల వివరించారు. జులై, ఆగస్టులలో యూరియా డిమాండ్ గరిష్ఠంగా పెరిగే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. నెలకు సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు అవసరమవుతుందని తెలిపారు. ఎరువుల పంపిణీ పారదర్శకతకు యూరియా యాప్ తీసుకొచ్చినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేశారు.





సంపాదకీయం

# ధాన్యం ఎగుమతి-దిగుమతులపై సమీక్ష అవసరం

**ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న రాజకీయ, ఆర్థిక పరిణామాలు వ్యవసాయ రంగంపైనా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియా ప్రాంతంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ వాణిజ్యంలో అనిశ్చితి పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఎగుమతులు, దిగుమతులు మందగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సందర్భాన్ని భారత్ తన వ్యవసాయ విధానాన్ని పునఃసమీక్షించుకునే అవకాశంగా ఉపయోగించుకోవాలి.**

భారత్ ఒకప్పుడు ఆహార ధాన్యాల్లో స్వావలంబన సాధించిన దేశంగా గుర్తింపు పొందింది. కానీ ఇటీవల కాలంలో పప్పు ధాన్యాలు, నూనె గింజలు వంటి పంటల విషయంలో విదేశీ దిగుమతులపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. అదే సమయంలో దేశీయంగా రైతులు పండిస్తున్న పంటలకు సరైన ధరలు లేకపోవడం, ప్రభుత్వ కొనుగోళ్లు సరిగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

తెలంగాణలో శనగ, మక్కజొన్న వంటి పంటలకు డిమాండ్ తగ్గిపోవడం రైతులను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ముఖ్యంగా శనగ కొనుగోళ్లపై ప్రభుత్వ స్పష్టత లేకపోవడంతో రైతులు అనిశ్చితిలో ఉన్నారు. కనీస మద్దతు ధర ప్రకటించినా, కొనుగోలు కేంద్రాలు సమయానికి ఏర్పాటు కాకపోవడంతో రైతులు తమ పంటలను ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు విక్రయించాల్సి వస్తోంది. పంట పెట్టుబడుల కోసం తీసుకున్న అప్పులు తీర్చాల్సిన రైతులకు ఇది మరింత భారంగా మారుతోంది.

ఈ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశీయంగా పండుతున్న పంటలను యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. ఆహార ధాన్యాలను సమగ్రంగా సేకరించి ప్రజలకు సరసమైన ధరల్లో అందించే విధంగా పక్కా ప్రణాళిక అవసరం. అలాగే నూనెలు, పప్పు ధాన్యాల దిగుమతులపై పునరాలోచన చేయడం ద్వారా దేశీయ రైతులకు రక్షణ కల్పించాలి.

ఇటీవలి బడ్జెట్‌లలో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు పూర్తిగా వినియోగం కాకపోవడం కూడా ఆందోళనకరమే. ధరల స్థిరీకరణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించకపోవడం రైతుల సమస్యలను మరింత పెంచుతోంది. మరోవైపు వివిధ పంటల కొనుగోళ్లలో నిర్లక్ష్యం కనిపించడం వల్ల రైతులు మార్కెట్ దయపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

ఇక నకిలీ విత్తనాలు, అధిక ధరలకు అమ్ముతున్న పురుగుమందులు రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. విత్తనాలు మొలకెత్తకపోయినా లేదా సరైన దిగుబడి రాకపోయినా రైతులకు సరైన నష్టపరిహారం అందే విధంగా చట్టాలు కచ్చితంగా అమలులో ఉండాలి. పంటల బీమా పథకాలు కూడా రైతులకు నిజమైన భరోసా కల్పించేలా పారదర్శకంగా అమలు కావాలి.

దేశంలో పండుతున్న పంటలకు సరైన ధరలు లేకపోవడం, అదే సమయంలో సాధారణ ప్రజలకు నిత్యావసర వస్తువులు అధిక ధరలకు అందడం ఒక విరుద్ధ పరిస్థితి. ఈ విరుద్ధతను తొలగించడానికి సమగ్ర వ్యవసాయ విధానం అవసరం.

దేశీయ పంటలను ప్రోత్సహించడం, రైతుల నుంచి సరైన ధరలకు కొనుగోలు చేయడం, ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే వ్యవసాయ రంగాన్ని రక్షించగలం. రైతు బలపడితేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. అందుకే ఇప్పుడే ఎగుమతులు, దిగుమతులు, ధరలు, రైతు రక్షణ అంశాలపై సమగ్రంగా సమీక్షించి స్పష్టమైన వ్యవసాయ విధానాన్ని రూపొందించడం అత్యవసరం.




# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

- అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో ఉద్రిక్తతలు
- రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు




**టెహ్రాన్, మార్చి 12:** ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మృతిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మృతుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక మీడియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవాలని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

# 'మోదీజీ.. ఎల్‌పీజీ!'

- గ్యాస్ కొరతపై పార్లమెంటు దద్దరిల్లింది
- మకరద్వారం వద్ద విపక్ష ఎంపీల ప్రదర్శన
- పొయ్యిలు ప్రదర్శించి వినూత్న నిరసన




**న్యూఢిల్లీ, మార్చి 12:** 'మోడీజి -ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర్', 'మోడీజి, ఎల్‌పిజి' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్ ÷ల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురువుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్దాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

# కాశ్మీర్ మాజీ సీఎంపై హత్యాయత్నం

- తృటిలో తప్పించుకున్న ఫరూక్ అబ్దుల్లా
- తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు




**జమ్ము, మార్చి 12:** జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం జరిగింది. ఓ వివాహ వేడుకలో నిందితుడు ఆయనపై కాల్పులకు పాల్పడేందుకు ప్రయత్నించాడు. వెంటనే భద్రతా సిబ్బంది అప్రమత్తమవడంతో.. ఫరూక్ సురక్షితంగా బయటపడ్డారు. 20 ఏళ్లుగా తాను ఫరూక్‌ను చంపాలనుకుంటున్నానని నిందితుడు పోలీసులతో పేర్కొన్నాడు. బుధవారం జమ్మూ శివార్లలోని హోటల్‌లో జరిగిన ఓ వివాహ వేడుకకు ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్మూకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్‌పై పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో తుపాకీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అతడిని పట్టుకొని చితకబాదారు. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు కూడా తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిందితుడు జమ్మూకి చెందిన 63 ఏళ్ల కమల్‌సింగ్ జమ్వాల్‌గా పోలీసులు గుర్తించారు. జమ్మూలో దుకాణాలు నడుపుతోన్న కమల్ విచారణ సమయంలో కీలక విషయాలు వెల్లడించాడు. గత 20 ఏళ్లుగా తాను ఫరూక్ అబ్దుల్లాను చంపాలనుకుంటున్నానని పేర్కొన్నాడు. ఇది తన వ్యక్తిగత అజెండాగా వెల్లడించాడు. కాల్పులకు ఉపయోగించిన తుపాకీకి లైసెన్స్ ఉన్నట్లు తెలిపాడు. ఘటన సమయంలో నిందితుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు పేర్కొన్నారు. తుపాకీని స్వాధీనం చేసుకున్నామని, ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. లోడ్ చేసిన తుపాకీతో తన తండ్రిని ఓ వ్యక్తి కాల్చేందుకు ప్రయత్నించాడని పేర్కొన్నారు. అయితే, భద్రతా సిబ్బంది అప్రమత్తతతో అది విఫలమైందన్నారు. ఫరూక్‌కు జెడ్ ప్లస్ భద్రత ఉన్న విషయాన్ని ఒమర్ ప్రస్తావించారు. ఇంత భద్రత ఉన్నా.. నిందితుడు అంత దగ్గరగా ఎలా రాగలిగాడని ప్రశ్నించారు. ఇక, భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని ఉప ముఖ్యమంత్రి ఛౌదరి పేర్కొన్నారు.

# దేశంలో ఇంధన కొరత లేదు

**తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయి**

**లోక్‌సభలో కేంద్రమంత్రి హర్దీప్ పురి సింగ్ ప్రకటన**

**ఎప్‌స్టీన్ ఫైళ్ల ప్రస్తావనతో గందరగోళం**



**న్యూఢిల్లీ, మార్చి 12:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేశంలో ఇంధన కొరతపై నెలకొన్న ఆందోళనల మధ్య కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ సరఫరాలో ఎలాంటి కొరత లేదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. లోక్‌సభలో జరిగిన చర్చలో మంత్రి మాట్లాడుతూ భారత్ వద్ద తగినన్ని క్రూడ్ ఆయిల్ నిల్వలు ఉన్నాయని, దేశీయ రిఫైనరీలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయన్నారు. ప్రజలు వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ లభ్యతపై ఆందోళన వ్యక్తమవుతున్న తరుణంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. ఆధునిక ఇంధన చరిత్రలో ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నప్పటికీ భారత్ తన ముడి చమురు అవసరాల కోసం భద్రమైన సరఫరా మార్గాలను ఏర్పాటు చేసుకుందని చెప్పారు. హర్మూజ్ జలసంధి సంక్షోభం భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపలేదని మంత్రి తెలిపారు. అంతేకాకుండా ప్రత్యామ్నాయ సరఫరా మార్గాల ద్వారా ఎల్‌ఎన్‌జీ కార్గోలు భారత్‌కు వస్తున్నాయని చెప్పారు. దేశంలో గృహాలు, పరిశ్రమలకు అవసరమైన ఇంధన సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. దేశీయ రిఫైనరీలకు ఇచ్చిన సూచనల మేరకు గత ఐదు రోజులలో ఎల్‌పీజీ ఉత్పత్తి సుమారు 28 శాతం పెరిగినట్లు మంత్రి వెల్లడించారు. గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యతనిస్తూ సరఫరా చేస్తున్నామని తెలిపారు. సిలిండర్ బుకింగ్ వ్యవస్థపై కూడా మంత్రి వివరించారు. నగరాల్లో 25 రోజుల వ్యవధి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధితో సరఫరా నిర్వహిస్తున్నామని చెప్పారు. దేశంలో వినియోగిస్తున్న ఎల్‌పీజీలో సుమారు 60 శాతం గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి అవుతున్నప్పటికీ సరఫరా వ్యవస్థపై ఎలాంటి ప్రభావం లేదన్నారు. ఇదిలా ఉండగా చర్చ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ "ఎప్‌స్టీన్ ఫైల్స్" అంశాన్ని ప్రస్తావించడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది. అనంతరం ప్రియాంక గాంధీ వాద్రాతో కలిసి రాహుల్ గాంధీ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. ఎలాంటి సంక్షోభం వచ్చినా దేశంలో ఇంధన సరఫరా నిలకడగా కొనసాగించేలా కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు.

శుక్రవారం
13 మార్చి 2026 | కరీంనగర్ | నేటి సాక్షి TGTEL/25/A1737 | NETI SAKSHI | 5

# వార్షికోత్సవం 'ఈవెంట్'..

## విద్యార్థుల జేబులే 'ఇన్వెస్ట్‌మెంట్'!




**గజ్వేల్ ప్రైవేట్ పాఠశాల ఆర్భాటాల వెనుక అసలు కథ ఇదేనా?**

**వార్షికోత్సవం పేరిట 800 మంది విద్యార్థుల నుంచి తల ఒక్కంటికి 700 రూపాయల బలవంతపు వసూళ్లు.**

**విద్యార్థుల ప్రతిభ కంటే డీజే సౌండ్లు, భారీ సెట్టింగులు, ఫంక్షన్ హాల్ హంగులకే పాఠశాల మొగ్గు.**

**లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూనే, చిన్న వేడుకలకు కూడా పిల్లలనే 'నిధుల వనరులు'గా మార్చుకున్న యాజమాన్యం.**

**మాజీ సీఎం నియోజకవర్గంలో ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా, విద్యాశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శలు.**

**నేటి సాక్షి,గజ్వేల్:** విద్యను అందించాల్సిన పాఠశాలలు ఇప్పుడు 'ఈవెంట్ మేనేజ్‌మెంట్' సంస్థలుగా మారుతున్నాయి. అక్షరాలు దిద్దించాల్సిన చేతులతో అక్రమ వసూళ్ల లెక్కలు రాయిస్తున్నాయి. గజ్వేల్ పట్టణంలోని ఒక ప్రముఖ ప్రైవేట్ పాఠశాల వార్షికోత్సవం పేరుతో సాగించిన వసూళ్ల పర్వం ఇప్పుడు పట్టణంలో కలకలం రేపుతోంది.

### డబ్బులు వారివి.. డబ్బా పాఠశాలది!

సదరు పాఠశాలలో చదువుతున్న సుమారు 800 మంది విద్యార్థుల నుంచి వార్షికోత్సవ ఖర్చుల నిమిత్తం యాజమాన్యం భారీగా వసూళ్లకు పాల్పడింది. ఒక్కో విద్యార్థి నుంచి 700 రూపాయలు వసూలు చేసి, ఆ మొత్తంతో పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అత్యంత ఆర్భాటంగా వేడుకలు నిర్వహించారు. రంగురంగుల విద్యుత్ అలంకరణలు, భారీ వేదికలు, డీజే శబ్దాలతో హంగామా చేశారు. అయితే ఈ ఖర్చులన్నీ పాఠశాల యాజమాన్యమే భరిస్తుందని భావించిన తల్లిదండ్రులకు, ఆ డబ్బు తన జేబులోదేనని తెలిసి షాక్‌కు గురయ్యారు.

### శ్రమ దోపిడీ కూడానా?

కేవలం డబ్బులు వసూలు చేయడమే కాకుండా, కార్యక్రమ ఏర్పాట్లలో కూడా విద్యార్థులనే వినియోగించుకోవడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు అధిక ఫీజులు వసూలు చేస్తూ, మరోవైపు ఇలాంటి వేడుకల పేరుతో అదనపు భారం మోపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల తన ప్రతిష్ఠను పెంచుకోవడానికి విద్యార్థులను 'ఏటీఎం' యంత్రాల్లా వాడుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### నిఘా ఎక్కడ? చర్యలేవి?

గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోనే ఇంత బహిరంగంగా అక్రమ వసూళ్లు జరుగుతున్నా, విద్యాశాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, సదరు పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, వసూలు చేసిన మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో తడి–పొడి చెత్త బుట్టల పంపిణీ

- UGD డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం





**నేటి సాక్షి గజ్వేల్ :** గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో పరిశుభ్రత మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ బిజెపి కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త బుట్టలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డులో కొంతకాలంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న UGD డ్రైనేజ్ సమస్యను మున్సిపల్ సిబ్బందితో చర్చించి వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. మున్సిపాలిటీ చేపడుతున్న శుభ్రత కార్యక్రమాలకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఇంట్లో చెత్తను తడి, పొడి వేర్వేరుగా వేరు చేసి బుట్టల్లో వేయడం వల్ల చెత్త నిర్వహణ సులభంగా జరుగుతుందని చెప్పారు. అలాగే వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజ్ సమస్యల వల్ల కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా వార్డు అభివృద్ధి కోసం ప్రజల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రొట్టెల రాందాసు, శ్రీరాం కృష్ణ, కదుల్ల ఎల్లేశం, కదుల్ల దేవేందర్, ఎల్ల మధు, పూదరి లింగం, శ్రీరామ్ రామకిషన్, కొలుపుల హనుమంతు, పూదరి కుమార్, ఎల్ల బాబు, తలారి రాజు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ సిబ్బంది మధు, అక్బర్ మరియు రిసోర్స్ పర్సన్స్ పుట్ట సుభద్ర, ఫాతిమా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారం అందించారు. వార్డు ప్రజలు కూడా కార్యక్రమానికి మంచి స్పందన చూపించి కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నడి ఊరిలో పశువుల మంద..

## చర్లపల్లిలో పారిశుద్ధ్యానికి 'గండం'!

- మందోటఉన్నామర్రిచెట్టు కిందకేపశువులు-గ్రామస్థులఆందోళన
- గ్రామం నడిబొడ్డున పశువుల మందను నిలిపివేస్తుండటంతో మురికికూపంగా మారుతున్న పరిసరాలు.
- పశువుల విసర్జనలతో దుర్వాసన, పెరిగిన ఈగలు, దోమలు.. రోగాల బారిన పడుతున్న వృద్ధులు, చిన్నపిల్లలు. పశువుల కోసం ఊరి బయట ప్రత్యేక స్థలం ఉన్నప్పటికీ, అక్కడికి తరలించకపోవడంపై గ్రామస్థుల ఆగ్రహం.
- 99 రోజుల ప్రణాళికలో భాగంగా మందను తరలిస్తామని పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డి వెల్లడి.





**నేటి సాక్షి, ఎండపల్లి:** ప్రభుత్వాలు పల్లె ప్రగతి కోసం ఎన్ని పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామం నడిబొడ్డున పశువుల మందను నిలిపివేస్తుండటం ఇప్పుడు స్థానికులకు పెద్ద సమస్యగా మారింది. మురికిగా మారిన గ్రామ వేదిక గ్రామస్థులు కూర్చుని సేదతీరే పూర్వపు మర్రిచెట్టు ప్రాంతం ఇప్పుడు పశువుల తాకిడితో అడుగుపెట్టలేని స్థితికి చేరింది. ప్రతి ఉదయం ఆవులు, బర్రెలను మేతకు తీసుకెళ్లే ముందు గంటల తరబడి ఇక్కడే నిలిపివేస్తుండటంతో పేడ, మూత్రంతో

ఆ ప్రాంతం దుర్వాసన వెదజల్లుతోంది. ముఖ్యంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు ఆ దారిలో వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మందోటకు తరలిస్తేనే పరిష్కారం గ్రామానికి వెలుపల పశువుల కోసం 'మందోట' ఉన్నప్పటికీ, పశువుల కాపరులు సౌలభ్యం కోసం గ్రామం మధ్యలోనే మందను ఆపుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గతంలో కొద్దిరోజులు మందోటకు తరలించినా, మళ్ళీ పాత పద్ధతికే రావడంతో సమస్య తీవ్రమైందని పేర్కొంటున్నారు. వర్షాలు పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని, తక్షణమే మందను ఊరి బయటకు తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

కార్యదర్శి వివరణ: చర్యలు తప్పవు

ఈ సమస్యపై 'నేటి సాక్షి' ప్రతినిధి గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి రెడ్డిని వివరణ కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గంతో కలిసి చర్చించి, త్వరలోనే పశువుల మందను ఊరి వెలుపల ఉన్న మందోటకు తరలిస్తామని, గ్రామంలో పరిశుభ్రతకు భంగం కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**నేటి సాక్షి తొగుట.. (వడ్డే నరసింహులు):** ప్రాథమిక పాఠశాల వెంకట్రావుపేట లో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జాలిగామ వెంకటయ్య సార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుంచి క్రమశిక్షణ అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, సురేందర్ రెడ్డి, శ్రీధర్, రేఖ ,శైలజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా అశ్విత్ ఎంఈఓ గా జస్వంత్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌గా హర్షవర్ధన్ పాఠశాల హెచ్ఎంగా సాత్విక్, ఐదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు

# ప్రైమరీ పాఠశాలలో ఫేర్వెల్

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ గుగులోత్ కమల**



**నేటిసాక్షి తిరుమలాయపాలెం (మెట్టు రుద్రరాజు):** తిరుమలాయపాలెం మండలం లోని పడమటి తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గూగులోత్ కమల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రాథమిక పాఠశాల నుంచి హైస్కూల్‌కు అడుగుపెడుతున్న విద్యార్థులు జీవితంలో కొత్త దశలోకి ప్రవేశిస్తున్నారని అన్నారు. చదువును లక్ష్యంగా తీసుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, గురువుల సూచనలు పాటిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. విద్యే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే గొప్ప ఆయుధమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు సర్పంచ్ గుగులోత్ కమల రుచికరమైన భోజనం ఏర్పాటు చేసి అందించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గుగులోత్ కమల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సింధు, ఉపాధ్యాయులు ఎస్. అరుణ, పంచాయతీ కార్యదర్శి బి. సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్ బి. పద్మ గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కవ్వంపల్లి పదవీ స్వీకారోత్సవం

**భారీగా తరలిన మండల కాంగ్రెస్ శ్రేణులు**




**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హైదరాబాద్ కు భారీగా తరలి వెళ్లారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో జరిగే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ గా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణస్వీకారానికి జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రెండు బస్సులతో పాటు ఇతర వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. హైదరాబాద్ వెళ్ళిన వారిలో ముస్కు ఉపేందర్ రెడ్డి మహిళా మండల అధ్యక్షురాలు రాజేశ్వరి తో పాటు పార్టీ నాయకులు మాతంగి అనిల్, సంతోష్, తిరుపతి, చింతల శ్రీధర్ రెడ్డి, ముసుకు కరుణాకర్ రెడ్డి, దేశరాజు అనిల్,మల్లికార్జున్, పీచు రవీందర్ రాష్ట్ర నాయకులు సంపతి ఉదయ్ కుమార్, పాకాల పరశురాం తదితరులు పాల్గొన్నారు

# కాకరవాయి గ్రామం లో ప్రజా పాలన

**ప్రణాళిక పనులు ప్రారంభం**



**నేటిసాక్షి తిరుమలాయపాలెం (మెట్టు రుద్రరాజు):** కాకరవాయి గ్రామం లో ప్రజా పాలన ప్రణాళిక పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రెండవ వార్డ్ సభ్యులు నల్లగట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామాన్ని పూర్తిగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని కార్యవర్గ సభ్యులు చేపట్టారు. గ్రామంలోని వీధులు, కాలువలు, పబ్లిక్ ప్రదేశాలను శుభ్రం చేసి స్వచ్ఛ గ్రామంగా మార్చేందుకు ప్రత్యేకంగా శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాలలో ప్రతి గ్రామస్తుడు చురుకుగా పాల్గొనాలని కోరారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. అలాగే బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కాకరవాయి రెండవ బీజేపీ వార్డు సభ్యుడు నల్లగట్టు శ్రీను మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామం శుభ్రత, అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్, ఉప సర్పంచ్ కొత్తపల్లి శ్రీను వినోద, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ మధు, ఎస్ కే పాషా, గుండా ఆంజనేయులు, గ్రామపంచాయతీ సిబ్బంది షేక్ బషీర్, పెద్దలు, యువకులు, మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

12-03-26 Neti Sakshi 1 (1)_Layout 1 3/13/2026 8:04 AM Page 6



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**చొప్పదండి ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం..**



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చొప్పదండి ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ చేశారన్నారు. సర్పంచుల పనితీరుతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం నెరవేరుతుందనీ, సర్పంచులు ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. 73వ రాజ్యంగా సవరణ ద్వారా సర్పంచులకు విశేషమైన అధికారులు కట్టబెట్టిందన్న విషయాన్ని గుర్తు చేస్తూ, గ్రామ ప్రజలు గొప్పగా చెప్పుకునేలా సర్పంచులు పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు సుడా చైర్మన్ మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. 99రోజుల కార్యాచరణను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ఒక పక్కా ప్రణాళికతో పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, డిపిఓ జగదీశ్వర్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఆర్డిఓ శ్రీధర్, డీఏవో భాగ్యలక్ష్మి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్‌లో మాత్రమే సిలిండర్ బుక్ చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు**



**నేటి సాక్షి ,మంచిర్యాల జిల్లా:** గ్యాస్ వినియోగదారులు ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఎల్ పి జి డీలర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి గ్యాస్ కంపెనీల సేల్స్ అధికారులతో ఫోన్ ద్వారా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో గృహ అవసరాల కోసం వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీలు, గోదాముల వద్దకు వెళ్లకుండా ఆన్ లైన్ లో మాత్రమే సిలిండర్లను బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ బుకింగ్ సమయం సింగిల్ సిలిండర్ వారికి 25 రోజులు, డబుల్ సిలిండర్ వారికి 30 రోజుల వ్యవధి ఉంటుందని తెలిపారు. గ్యాస్ డెలివరీ చేసే సమయంలో వినియోగదారులు డెలివరీ బాయ్ కు ఓ టి పి చెప్పి సహకరించాలని, హోటల్, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్ మాత్రమే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల విషయంలో ఎవరైనా కృత్రిమ కొరతను సృష్టించి, బ్లాక్ మార్కెట్ లో సిలిండర్లను విక్రయించాలని చూస్తే నిత్యవసరల సరుకుల చట్టం 1955 క్రింద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ పి జి వినియోగదారులు కె వై సి తప్పనిసరిగా చేసుకోవాలని, గ్యాస్ ఏజెన్సీ ల వద్ద, ఆన్ లైన్, గ్యాస్ కంపెనీ అధికారిక వెబ్సైట్, యాప్ లో, గ్యాస్ సిలిండర్ పంపిణీ సమయంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుల వద్ద పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.

## కలెక్టర్ కోసం పేట జిల్లా ప్రజల ఎదురుచూపులు....!?

**పాత కలెక్టర్ బదిలీ కొత్త కలెక్టర్ వచ్చి 15 రోజులు...**

**ప్రజల అవసరాల కోసం కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయానికి తిరుగుతున్న జిల్లా ప్రజలు...**




**నేటి సాక్షి, నారాయణపేట, ( ఇమామ్ సాబ్ ):** ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల వారీగా గత నెల కలెక్టర్లను బదిలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.. అందులో భాగంగా పేట జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న పట్నాయక్ ను బదిలీ చేస్తూ ప్రాతిక్ జైనుల ను నారాయణపేట జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇలా ఉండగా పదవి బాధ్యతలు చేపట్టి నూతన కలెక్టర్ ఇంతవరకు దాదాపు 15 రోజులు గడుస్తున్న కలెక్టర్ గారు అందుబాటులో లేరని ఇప్పటికీ జిల్లాలో అదనపు కలెక్టర్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేట జిల్లా రైతులు సామాన్య ప్రజలు జిల్లాలో వాపోతున్నారు. ప్రతిరోజు మండలాల నుంచి గ్రామాల నుంచి కలెక్టర్ కోసం గ్రామాల ప్రజలు కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని చెప్పుకుంటున్నారు. కనుక ప్రజల అవసరాలను అర్థం చేసుకొని నూతన కలెక్టర్ గారు అందుబాటులోకి రావాలని పేట జిల్లా ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా పలు మండలాల అధికారులు కూడా కలెక్టర్ కోసం ఎదురుచూస్తున్నట్లు చర్చించుకోవడం పేట జిల్లాలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

# దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి ఘటనపై ఆగ్రహం...

- నాలుగు నెలలు గడిచిన దళిత బిడ్డ మృతిపై దంపతులు మౌనం వీడాలి...
- రాజేష్ మృతి ఘటనపై చర్యలు తీసుకోకపోతే మార్చి 14న హుజూర్ నగర్ లో సీఎం కాన్వాయ్ అడ్డుకుంటాం..
- రాజేష్ మృతి శాపం కట్టుకుంటారా -- చేతికి చుట్టుకుంటారా..?
- బాధ్యులైన ఎస్ఐ -- సీఐలను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలి..
- దళిత బిడ్డ రాజేష్ కీ న్యాయం జరిగే వరకు పోరాటం...
- కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**నేటి సాక్షి, మునగాల( పాముల రాఘవేందర్):** చిరుకూరు పోలీస్ స్టేషన్‌లో దళిత యువకుడు కర్ల రాజేష్ చిత్రహింసలకు గురై మృతి చెంది నాలుగు నెలలు గడిచిన ఉత్తమ్ దంపతులు మౌనం విడాలని.కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత యువకుడి మృతి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగించే విషయం అని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్లా రాజేష్ మృతి చెందిన ఘటనలో బాధ్యులుగా ఉన్న చిరుకూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సీఐలను వెంటనే ఉద్యోగాల నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్వతంత్రంగా పూర్తి స్థాయి విచారణ జరిపి నిజాలను వెలికితీయాలని, బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మార్చి 14వ తేదీన హుజూర్ నగర్ లో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి ఈ ఘటనను తీసుకెళ్తామని లేకుంటే సీఎం కాన్వయను అడ్డుకుంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. కోదాడ నియోజకవర్గంలో జరిగిన ఈ విషాద ఘటనపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ఇప్పటివరకు స్పందించకపోవడం ఆశ్చర్యకరమని ఆయన విమర్శించారు. దళిత యువకుడు అన్యాయంగా ప్రాణాలు కోల్పోయినా కూడా ఉత్తమ్ దంపతులు మౌనం పాటించడం ప్రజల్లో ఆగ్రహాన్ని కలిగిస్తోందన్నారు. దళితుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడు మందకృష్ణ మాదిగ సంఘటనపై స్పందించి ఉద్యమం చేపట్టినా కూడా అధికార ప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కర్ల రాజేష్ కుటుంబ సభ్యులను ఆదుకుని వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనపై నిజాలు బయటకు రావాలంటే ఉత్తమ్ దంపతులు మౌనం వీడాలి లేదంటే పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేసి తగిన పరిహారం అందించాలి. రాజేష్ మృతి ఘటనపై న్యాయం జరిగే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# నస్పూర్ సహారా ఇండియా కార్యాలయం ముందు బాధితుల ధర్నా

**మేము కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్.**



**నేటి సాక్షి, మంచిర్యాల్ (శ్రీధర్ దమ్ము):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ సిసిసి ఎక్స్ రోడ్ వద్ద గల సహారా ఇండియా కార్యాలయం ముందు సహారా బాధితులు మేము కట్టిన డిపాజిట్లను వెంటనే చెల్లించాలని వినతిపత్రం ఇచ్చి నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టడం జరిగింది. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సహారా ఇండియా సంస్థపై గతంలో ఉన్న నమ్మకంతో మేము కష్టపడి పైసా పైసా పోగేసి కూడా పెట్టుకొని సంపాదించుకున్న వేలాది రూపాయలను సహారా సంస్థ ఏజెంట్ల మాయమాటలు నమ్మి సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వయోవృద్ధులు ఒంటరి మహిళలు కూలినాలు చేసుకొనే పేద మధ్య తరగతి ప్రజలు చిరు వ్యాపారులు తదితరులు సహారా సహారా ఇండియా సంస్థలో కోట్లాది రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేసినారని విషయాన్ని ఈ వినతిపత్రంలో మేనేజర్ గారికి తెలియజేయడం జరిగినది .కానీ సహారా ఇండియా సంస్థలు పిక్స్ డిపాజిట్ చేసిన లక్షలాదిమంది ఖాతాదారుల పాలసీలు మెచ్యూరిటీలు పూర్తి అయి ఏండ్లు , సంవత్సరాలు గడుస్తున్న లక్షలాదిమంది సహారా ఖాతాదారులైన సీనియర్ సిటిజన్స్ వృద్ధ మహిళలను వయోవృద్ధులను సహారా ఇండియా ఆఫీసుల చుట్టూ మా చెప్పులు అరిగేలా తిపించుకుంటూ ఒక నెల తర్వాత రండి మూడు నెలల తర్వాత రండి ఆరు నెలల తర్వాత రండి అంటూ ఆన్లైన్లో నమోదు చేయాలని సహారా ఇండియా ఫిక్స్ డిపాజిట్ పట్టాలో తప్పులు ఉన్నాయని లాయర్ ద్వారా నోటరీ తేవాలని కలబొల్లి మాటలు చెప్తూ సంవత్సరాల తరబడి సహారా ఆఫీసుల చుట్టూ మమ్ములను తిపించుకుంటున్నారని ఈ సందర్భంగా బాధితులు వాపోయినారు. సహారా ఇండియా లో పాలసీలు మెచ్యూరిటీ పూర్తిఅయిన వారి డబ్బులు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు. అదేవిధంగా సహారా ఇండియాలో లక్షలాదిమంది డిపాజిట్ చేసిన ఖాతాదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో మానసిక మానసిక శోభ అనుభవిస్తున్నారని మేనేజర్ గారికి తెలియజేసినారు. కావున 10-15 రోజులలో సహారా ఇండియా సంస్థలో మేము డిపాజిట్ చేసిన ఖాతాదారులకు వారి వారి డబ్బులు వెంటనే చెల్లించాలని లేనియెడల సహారా కార్యాలయం ముందు బెల్లంపల్లి మందమర్రి మంచిర్యాల నస్పూర్ సహారా కార్యాలయం ముందు సహారా ఖాతాదారులతో కలిసి శాంతియుతంగా పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలు గాని లేకుంటే అమర నిరాహార దీక్షలు గాని చేపడతామని ఈ సందర్భంగా మేనేర్ గారికి తెలియజేయడం జరిగినది. అదేవిధంగా స్థానికంగా ఉండేటువంటి ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు గారి మరి అదే విధంగా ఎంపీ గారు కానీ లేకుంటే స్థానిక ప్రభుత్వంలోని మంత్రులు గాని , స్థానిక మన జిల్లా కలెక్టర్ గారు కానీ సహారా బాధితుల మొరను వెంటనే ఆలకించి సంబంధిత సహారా సంస్థ యాజమాన్యం తో మాట్లాడి ఆర్థిక ఇబ్బందులతో సతమత అవుతున్న సహారా బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకులు గజెల్లి వెంకటయ్య , సహారా బాధితులు జి వెంకట్ రెడ్డి , పెద్దపల్లి మల్లయ్య , మోతే కాంతయ్య, డి రాజమౌళి , అంకం సతీష్ , రెడవని శంకర్, కే మల్లయ్య, పిరిపిరెడ్డి అరుణ , నక్షత్ర , మహేష్, సహారా మహిళా బాధితులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# గ్యాస్ వినియోగదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి



**నేటి సాక్షి గజ్వేల్ :** గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) నమోదు చేయించుకోవాలని గజ్వేల్ శేషమా ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు నంబూరి రామలింగేశ్వరరావు సూచించారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు దేశవ్యాప్తంగా గ్యాస్ కనెక్షన్లను ఆధార్‌తో అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. గత కొన్ని నెలలుగా గ్యాస్ డీలర్లు మొబైల్ యాప్‌ల ద్వారా వినియోగదారుల వద్దకే వెళ్లి ఈ-కేవైసీ నమోదు చేస్తున్నారని తెలిపారు. కొంతమంది వినియోగదారులు సిలిండర్ సరఫరా సమయంలోనే ఈ ప్రక్రియ పూర్తి చేయించుకుంటున్నప్పటికీ, ఇంకా లక్ష్యానికి తగిన స్థాయిలో నమోదు జరగలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్యాస్ వినియోగదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ-కేవైసీ చేయించుకోని వినియోగదారులకు భవిష్యత్తులో సిలిండర్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్‌తో సమీప గ్యాస్ ఏజెన్సీని లేదా డెలివరీ సిబ్బందిని సంప్రదించి వెంటనే ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇక రీఫిల్ సిలిండర్ బుకింగ్ నిబంధనల్లో కూడా మార్పులు చేసినట్లు తెలిపారు. గతంలో సిలిండర్ తీసుకున్న తర్వాత 20 రోజులకే కొత్త సిలిండర్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉండేదని, ఇకపై 25 రోజుల తర్వాత మాత్రమే రీఫిల్ బుకింగ్ చేయగలరని వివరించారు. వినియోగదారులు ఈ మార్పులను గమనించి ముందుగానే బుకింగ్ ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. అలాగే గ్యాస్ వినియోగంలో భద్రతా నియమాలు పాటించాలని, లీకేజీ అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీకి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. గజ్వేల్ పరిధిలో ఉన్న వినియోగదారులందరూ త్వరగా ఈ-కేవైసీ నమోదు పూర్తి చేసి ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని నంబూరి రామలింగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## గ్రామపంచాయతీ దుకాణదారులు వెంటనే ఖాళీ చేయాలి

**మరికల్ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి....**



**నేటి సాక్షి నారాయణపేట, ( ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీకి సంబంధించిన దుకాణదారులు వేలంపాటలో దుకాణాలను దక్కించుకున్న వారికి వెంటనే అప్పగించడం జరుగుతుందని మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. గురువారం, మరికల్ గ్రామంలో గల గ్రామపంచాయతీ దుకాణాలను వద్దకు పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది వెళ్ళినారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ వేలంపాటలో దక్కించుకున్న వారికి రెండు రోజుల లోపల దుకాణాలను అప్పగించాలని అన్నారు. తక్షణమే దుకాణదారులు ఖాళీ చేయాలని దుకాణ యజమానులను ఆదేశించారు. లేనియెడల గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా ఖాళీ చేయిస్తామని ఆయన హెచ్చరించారు. కోర్టుకు వెళ్లిన దుకాణాదారులు కిరాయిలు ప్రతినెల చెల్లించాల్సి ఉంటుందని, అందుకు దుకాణదారులకు నోటీసులు కూడా అందజేయడం జరిగిందని ఆయన వివరించారు. సకాలంలో మరికల్ గ్రామపంచాయతీ దుకాణదారులు అద్దె చెల్లించని యేడల దుకాణాలను ఖాళీ చేయిస్తామని సూచించారు.



# ఆర్సీబీకి బిగ్ షాక్

## కీలక ప్లేయర్ దూరం

### గాయం నుంచి కోలుకోని స్టార్ పేసర్ జాష్ హేజిల్‌వుడ్..

### ఇంకా ఫిజియో పర్యవేక్షణలోనే బౌలర్..

**బెంగళూరు:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ మరికొద్ది రోజుల్లోనే ప్రారంభం కానుంది. మార్చి 28 నుంచి మొదలవ్వనున్న ఈ 19వ సీజన్ కోసం అన్ని జట్లు సిద్ధమవుతున్నాయి. అయితే.. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు శిబిరంలో మాత్రం ఒక ఆందోళనకరమైన వార్త చర్చనీయాంశంగా మారింది. ఆ జట్టు ప్రధాన బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ ఫిట్‌నెస్ సమస్యలు బెంగళూరు అభిమానులను కలవరపెడుతున్నాయి.

**గత సీజన్ హీరో ఇప్పుడు సందేహంలో..**

దశాబ్దాల నిరీక్షణ తర్వాత 2025లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న ఆర్సీబీ విజయంలో జోష్ హేజిల్‌వుడ్ కీలక పాత్ర పోషించారు. గతేడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడమే కాకుండా... పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో తన అద్భుతమైన బౌలింగ్‌తో జట్టును విజేతగా నిలిపారు. అటువంటి కీలక బౌలర్ ఇప్పుడు గాయం కారణంగా జట్టుకు దూరమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. యాషెస్ సిరీస్, భారత్‌తో జరిగిన టీ20 సిరీస్‌లకు దూరమైన హేజిల్‌వుడ్.. ప్రస్తుతం ఫిజియోల పర్యవేక్షణలో కోలుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే.. ఆయన ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్‌ను సాధించలేదని సమాచారం. మార్చి 28 నాటికి ఆయన మైదానంలోకి దిగే అవకాశం ప్రస్తుతం 50-50 శాతంగానే ఉందని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఒకవేళ హేజిల్‌వుడ్ ఐపీఎల్ 2026 ప్రారంభానికి అందుబాటులో లేకపోతే.. అది ఆర్సీబీ బౌలింగ్ విభాగంపై పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉంది. టైటిల్ డిఫెండింగ్ లక్ష్యంతో బరిలోకి దిగుతున్న బెంగళూరు జట్టుకు.. ఈ స్టార్ పేసర్ గాయం పెద్ద ఎదురుదెబ్బగా మారనుంది. హేజిల్‌వుడ్ త్వరగా కోలుకోవాలని ఆర్సీబీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# రాహుల్ ద్రావిడ్‌కు అరుదైన గౌరవం



**బీసీసీఐ ప్రతిష్టాత్మక సీకే నాయుడు జీవిత సాఫల్య పురస్కారం**

- భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కు ఈ ఏడాది సంవత్సరపు ఉత్తమ క్రికెటర్ పురస్కారం
- యువ క్రికెటర్ ఆయుష్ మాత్రేకు దేశీయ పరిమిత ఓవర్ల క్రికెట్లో ఉత్తమ ఆల్‌రౌండర్‌గా లాలా అమర్‌నాథ్ పురస్కారం
- మిథాలీ రాజ్ కు కూడా జీవిత సాఫల్య తరహా పురస్కారం
- దేశీయ క్రికెట్లో ఉత్తమ సంఘంగా ముంబై క్రికెట్ సంఘం..

**ఢిల్లీ:** భారత మాజీ క్రికెటర్, మాజీ టీమిండియా కోచ్, లెజండరీ ఆటగాళ్లలో ఒక్కరైనా రాహుల్ ద్రావిడ్ కు బీసీసీఐ వార్షిక నమన్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మకమైన కోల్ సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్మెంట్ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం మార్చి 15న ఢిల్లీలో జరగనుంది. ఇదే కార్యక్రమంలో భారత టెస్ట్, వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కు 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ఇవ్వనున్నారు. అందిన నివేదిక ప్రకారం.. ముంబైకి చెందిన యువ క్రికెటర్ 'ఆయుష్ మాత్రే'కు దేశీయ పరిమిత ఓవర్ల క్రికెట్లో ఉత్తమ ఆల్‌రౌండర్‌గా 'లాలా అమర్‌నాథ్' అవార్డు ప్రదానం చేయనున్నారు. ఇటీవల ఐసీసీ నిర్వహించిన అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్‌లో జింబాబ్వే అండ్‌నమీబియాలో జరిగిన టోర్నీలో భారత్ అండర్-19 జట్టును విజయపథంలో నడిపించిన కెప్టెన్‌గా గుర్తింపు పొందాడు. మరోవైపు.. భారత మాజీ మహిళా జట్టు కెప్టెన్ "మిథాలీ రాజ్" కు కూడా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ తరహా అవార్డు ఇవ్వాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం. అలాగే దేశీయ క్రికెట్లో ఉత్తమ క్రికెట్ అసోసియేషన్‌గా "ముంబై క్రికెట్ అసోసియేషన్" ను సత్కరించనున్నారు. రాహుల్ ద్రవిడ్ భారత క్రికెట్‌కు చేసిన సేవల కారణంగా ఈ అత్యున్నత అవార్డుకు అర్హుడిగా నిలిచారు. 2012లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత ఆయన నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ గా, భారత అండర్-19 జట్టు కోచ్ గా, తర్వాత భారత సీనియర్ జట్టు హెడ్ కోచ్ గా సేవలందించారు. బ్యాటింగ్‌లో భారత్ కు "ది వాల్" గా నిలిచారు. టెస్ట్ క్రికెట్లో అత్యుత్తమ బ్యాట్స్‌మన్‌లలో ఒకరిగా గుర్తింపు పొందిన ద్రవిడ్.. టెస్ట్ మ్యాచ్‌లలో 13,288 పరుగులు, వన్డేల్లో 10,889 పరుగులు సాధించారు. రిటైర్మెంట్ తర్వాత కొంతకాలం కామెంటేటర్‌గా పనిచేసిన ఆయన.. ఆ తర్వాత కోచింగ్ బాధ్యతలు చేపట్టారు. ఆయన కోచ్ గా ఉన్న సమయంలో భారత్ ఐసీసీ టోర్నీల్లో మంచి ప్రదర్శన చేసింది. ప్రపంచకప్ ఫైనల్‌కు చేరడమే కాకుండా.. 2024లో జరిగిన ఐసీసీ టీ20 వరల్డ్ కప్ ను కూడా గెలుచుకుంది. ఇక శుభ్‌మన్ గిల్ విషయానికి వస్తే.. ఇంగ్లండ్ పై జరిగిన టెస్ట్ సిరీస్‌లో తొలి సారి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి జట్టును అద్భుతంగా నడిపించాడు. ఆ సిరీస్ లో 700కు పైగా పరుగులు సాధించి ప్రత్యేక రికార్డు సృష్టించాడు. దీంతో అతడికి ఈ ఏడాది 'క్రికెటర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కనుంది.





# గంభీర్-అగార్కర్ మధ్య విభేదాలు

**ఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్ 2026 ముగిసింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ గెలిచి.. పొట్టి కప్ కైవసం చేసుకుంది. ప్రస్తుతం ప్లేయర్స్ అందరూ ఇళ్లకు చేరుకొని వరల్డ్ కప్ విజయాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సమయంలో టీమిండియా గురించి ఓ ఆసక్తికర న్యూస్ బయటికొచ్చింది. టీ20 వరల్డ్ కప్ జట్టు ఎంపిక సందర్భంగా కీలక చర్చలు జరిగాయని సమాచారం. ముఖ్యంగా యువ బ్యాటర్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎంపిక విషయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మధ్య విభేదాలు తలెత్తినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రిపోర్టుల ప్రకారం.. 2026 టీ20 వరల్డ్ కప్ జట్టులో శుభ్‌మన్ గిల్‌ను తప్పనిసరిగా చేర్చాలని కోచ్ గౌతమ్ గంభీర్ భావించాడు. అతని టెక్నికల్ క్లాస్, స్థిరమైన బ్యాటింగ్ టీమ్‌కు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడట. అయితే జట్టు కాంబినేషన్ విషయంలో సెలెక్టర్ అజిత్ అగర్కర్ తన నిర్ణయంను మార్చుకోలేదట. టీ20 ఫార్మాట్‌లో దూకుడైన ఆటగాళ్లు జట్టుకు మరింత ఉపయోగపడతారని అగార్కర్ భావించాడట. అందుకే సెలెక్టర్లు ఇషాన్ కిషన్, రింకూ సింగ్ వంటి హిట్టర్లను జట్టులోకి ఎంపిక చేయడానికే ప్రాధాన్యం ఇచ్చారట. సెలెక్టర్ల అభిప్రాయం ప్రకారం శుభ్‌మన్ గిల్ మంచి ఆటగాడే అయినప్పటికీ.. 2026 టీ20 వరల్డ్ కప్ జట్టులో ప్రతి ఆటగాడికి ప్రత్యేక పాత్ర అవసరమని భావించారు. ఆ కారణంగానే గిల్ ఈసారి జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడని సమాచారం. మెగా టోర్నీ ముందు గిల్ ఫామ్ కోల్పోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామాలు భారత క్రికెట్ వర్గాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గౌతమ్ గంభీర్-అజిత్ అగార్కర్ మధ్య జరిగిన ఈ చర్చ.. టీమ్ సెలక్షన్‌లో ఎంతగా ఆలోచనలు ఉంటాయో స్పష్టంగా తెలుస్తోంది. భారత్ టీ20 వరల్డ్ కప్ గెలవడంతో.. అగార్కర్ నిర్ణయం సరైందే అని ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.



# ప్రపంచకప్ సెమీఫైనల్‌లో భారత మహిళల హాకీ జట్టు

## టైటిల్ లక్ష్యంగా ముందుకు సాగుతున్న టీమ్ ఇండియా

**ఇటలీ డిఫెన్స్‌ను ఛేదించేందుకు ప్రత్యేక వ్యూహాలు ● ఫైనల్ చేరేందుకు కీలక పోరు**




**ఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టు జైత్రయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శిస్తూ ఇప్పటికే ప్రపంచకప్‌లో తమ బెర్త్‌ను ఖరారు చేసుకున్న భారత్, ఇప్పుడు తమ తదుపరి లక్ష్యమైన టైటిల్ విజయంపై కన్నేసింది. ఈ టోర్నమెంట్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న భారత్, సెమీఫైనల్‌కు చేరడం ద్వారా ప్రపంచకప్‌కు అర్హత సాధించాలన్న మొదటి లక్ష్యాన్ని చేరుకుంది. అయితే, కేవలం అర్హతతోనే సంతృప్తి చెందకుండా, చాంపియన్లుగా నిలవాలన్న పట్టుదలతో ఆటగాళ్లు ఉన్నారు. సెమీఫైనల్‌లో బలమైన ఇటలీని ఎదుర్కోవడం భారత జట్టుకు అసలైన పరీక్ష కానుంది. ఫైనల్‌కు చేరాలంటే ఈ మ్యాచ్‌లో గెలుపు అనివార్యం. సెమీఫైనల్ వంటి కీలక మ్యాచ్‌కు ముందు జట్టు వ్యూహాలపై కోచ్, ప్లేయర్లు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యర్థి జట్టు ఇటలీ డిఫెన్స్‌ను ఎలా ఛేదించాలనే దానిపై పక్కా ప్రణాళికలతో కసరత్తు చేస్తున్నారు. జట్టులో ఉన్న యువ రక్తం , అనుభవజ్ఞుల కలయిక భారత్‌కు ప్రధాన బలంగా మారింది. వరుస విజయాలు అందించిన జోష్‌తో ఉన్న భారత జట్టు, ఇటలీని ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లాలని గట్టి నిర్ణయంతో ఉంది. ఈ కీలక పోరు కోసం క్రీడా అభిమానులు కూడా భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు.

# సన్‌రైజర్స్ జట్టులో పాకిస్థాన్ స్పిన్నర్

**ఢిల్లీ:** సన్‌రైజర్స్ జట్టులో దాయాది మిస్టరీ స్పిన్నర్‌కు చోటు దక్కింది. గురువారం జరిగిన ది హండ్రెడ్ వేలంలో అబ్రార్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీ భారీ ధరకు కొన్నది. పొట్టి క్రికెట్‌లో భారత ఫ్రాంచైజీలు పాకిస్థాన్ ఆటగాళ్లను కొనడం మానేసి చాలా రోజులైంది. ఐపీఎల్ ఆరంభంలో కొందరికి అవకాశాలిచ్చినా ఆ తర్వాత మాత్రం పాక్ ఆటగాళ్లకు నో ఎంట్రీ బోర్డు పెట్టింది బీసీసీఐ. అలాంటిది ఇప్పుడు సన్‌రైజర్స్ జట్టులో దాయాది మిస్టరీ స్పిన్నర్‌కు చోటు దక్కింది. గురువారం జరిగిన ది హండ్రెడ్ వేలంలో అబ్రార్ అహ్మద్ ను సన్‌రైజర్స్ లీడ్స్ ఫ్రాంచైజీ భారీ ధరకు కొన్నది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ విదేశీ లీగ్స్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇంగ్లండ్ వేదికగా జరిగే ది హండ్రెడ్ లీగ్‌లోనూ ఇటీవలే ఆరెంజ్ ఆర్మీకి ఒక జట్టును కొన్నది. ఆ టీమ్ పేరు సన్‌రైజర్స్ లీడ్స్. తాజా వేలంలోపాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్‌ను కావ్య మారన్ బృందం కొన్నది. తనను కొనుగోలు చేయడం పట్ల అబ్రార్ సంతోషం వ్యక్తం చేశాడు. 'నన్ను తీసుకున్నందుకు సన్‌రైజర్స్ లీడ్స్‌కు ధన్యవాదాలు. నాపై నమ్మకం ఉంచినందుకు కావ్య మారన్‌కు కృతజ్ఞతలు. సన్‌రైజర్స్ జట్టు ఈ ఏడాది ది హండ్రెడ్ ట్రోఫీ గెలవడంలో నా వంతు పాత్ర పోషిస్తాను' అని అబ్రార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు. సన్‌రైజర్స్ లీడ్స్ వేలంలో అబ్రార్‌ను లక్షా తొంభై వేల యూరోలకు (190,000) భారతీయ కరెన్సీలో రూ. 2.34 కోట్లకు దక్కించుకుంది.





# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్




ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్స్ట్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.

# వృషకర్మ కోసం నాగచైతన్య కసరత్తులు

యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక్ వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక్ బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుక్‌లో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుక్‌లోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానుల్గు ÷ర్ ఎమోజీలు, లైక్స్‌తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షూటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.







I request all media platforms, influencers, and individuals who are circulating this content or related narratives to remove them immediately. You have 24 hours from the time of this statement to do so.

Failing this, starting tomorrow, appropriate legal action will be initiated - including the issuance of legal notices to individuals, influencers, digital platforms, or media organizations involved in the continued circulation of defamatory or privacy-violating content, in accordance with applicable law.

This step is not taken lightly, but it has become necessary.

ಇಲ್ಲಿ ತನಕ ನನಗೆ ತುಂಬಾ ಜನ ಪ್ರೀತಿಯಿಂದ ಸಪೋರ್ಟ್ ಮಾಡಿದ್ದೀರ. ಅವರೆಲ್ರಿಗೂ ತುಂಬು ಹೃದಯದ ಧನ್ಯವಾದಗಳು.

ಒಂದ್ ಮಾತು ಈ ಸಮಯದಲ್ಲಿ ಹೇಳಲೇಬೇಕು ಅನ್ನಿದೆ - ಬೇಕಂತ ನಮ್ಮ ಖಾಸಗಿ ಜೀವನದ ಬಗ್ಗೆ ಬೈಕೊಂಡ್ ಮಾತ್ನಾಡೋ ಜನ, ಒಂದ್ ಅರ್ಥ ಮಾಡ್ಕೋಬೇಕು - ಅವರೆಲ್ಲ ನನ್ನ ಜೀವನ ಹೇಗಿರಬೇಕು ಅಂತ ನಿರ್ಧಾರ ಮಾಡಕ್ಕಾಗತ್ತಾ? ನಮ್ ಜೀವನ ನಮ್ದಲ್ವಾ? ನಮ್ ನಿರ್ಧಾರ ನಾವೇ ತೊಗೋಬೇಕು ಮತ್ತೆ ತೊಗೋತೀವಿ ಕೂಡ.

Thankyou,
Much love.

## ఇప్పటిదాకా భరించా..

### ఇక సహించేది లేదు: రష్మిక హెచ్చరిక!

తనపై గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న వ్యక్తిగత దాడులు, అసత్య ప్రచారాలపై సినీ నటి రష్మిక మందన్న ఎట్టకేలకు మౌనాన్ని వీడారు. సోషల్ మీడియా వేదికగా తనను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్న వారిపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పబ్లిక్ లైఫ్‌లో ఉన్నప్పుడు విమర్శలు సహజమేనని ఇప్పటిదాకా ఓపిక పట్టానని, కానీ తాజాగా జరిగిన పరిణామాలు గీత దాటాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన అనుమతి లేకుండా గతంలో జరిగిన ప్రైవేట్ సంభాషణలను రికార్డ్ చేసి, సందర్భం లేకుండా వాడుతూ వివాదాలు సృష్టించడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా రష్మిక తల్లి సుమన్ మందన్నకు సంబంధించిన ఒక ఆడియో క్లిప్ లీక్ అవ్వడం సినీ వర్గాల్లో సంచలనంగా మారింది. రష్మిక, రక్షిత్ శెట్టిల మధ్య విభేదాలకు ప్రధాన కారణం ఆమె కెరీర్ అని, పెళ్లి తర్వాత నటనకు స్వస్తి చెప్పాలని రక్షిత్ కుటుంబం ఒత్తిడి తెచ్చినట్లు ఆ ఆడియోలో ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా 'గీత గోవిందం' సినిమాలోని కొన్ని దృశ్యాల పట్ల రక్షిత్ అసంతృప్తి వ్యక్తం చేశారని, సినిమాలు మానేస్తున్నట్లు రష్మిక బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై స్పందించిన రష్మిక, తన కుటుంబ సభ్యులను, స్నేహితులను ఈ వివాదాల్లోకి లాగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వ్యూస్ కోసం ద్వేషాన్ని పెంచేలా ప్రవర్తిస్తున్న మీడియా సంస్థలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు వెంటనే సదరు కంటెంట్ ను తొలగించాలని రష్మిక డిమాండ్ చేశారు. ఈ ప్రకటన చేసిన 24 గంటల్లోగా ఆ సమాచారాన్ని తొలగించకపోతే రేపటి నుండి చట్టపరమైన చర్యలు చేపడతామని, బాధ్యులకు లీగల్ నోటీసులు పంపుతామని ఆమె హెచ్చరించారు. తన జీవితం ఎలా ఉండాలో నిర్ణయించే అధికారం ఇతరులకు లేదని, తన నిర్ణయాలు నేనే తీసుకుంటానని కన్నడ భాషలో ఇచ్చిన సందేశం ద్వారా ఆమె స్పష్టం చేశారు.



## సినిమాను మించిన ట్విస్టులు..

### ముగిసిన హన్సిక వైవాహిక బంధం

టాలీవుడ్ 'దేశముదురు' హన్సిక మోత్వాని వైవాహిక జీవితం మరోసారి వార్తల్లో నిలిచింది. గత కొంతకాలంగా భర్త సోహైల్ కతూరియాతో విడివిడిగా ఉంటున్న ఆమె, తాజాగా కోర్టు ద్వారా అధికారికంగా విడాకులు తీసుకున్నట్లు సమాచారం. ఎన్నో ట్విస్టులు, టర్నుల మధ్య జరిగిన వీరి ప్రేమ వివాహం కేవలం రెండేళ్లకే ముగిసిపోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తెలుగులో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన హన్సిక, ఆ తర్వాత బాలీవుడ్‌కు మకాం మార్చి అక్కడే తన వ్యాపార భాగస్వామి అయిన సోహైల్‌ను ప్రేమించి పెళ్లాడింది. మొదటి భార్యతో సోహైల్ విడిపోయిన తర్వాత, హన్సిక అతనితో ప్రేమలో పడి 2022లో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. తన స్నేహితురాలి మాజీ భర్తను పెళ్లి చేసుకుంటున్నారన్న విమర్శలు సోషల్ మీడియాలో వెల్లువెత్తినప్పటికీ, హన్సిక వాటన్నింటినీ తట్టుకుని ముందుకు సాగారు. అయితే, పెళ్లయిన కొద్ది కాలానికే వీరి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. గత రెండేళ్లుగా వీరిద్దరూ దూరంగా ఉంటున్నారని, రాజీ ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరికి న్యాయస్థానం ద్వారా విడిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భారీ అంచనాలతో ప్రారంభమైన ఈ వైవాహిక బంధం ఇలా అర్ధాంతరంగా ముగిసిపోవడం అభిమానులను విస్మయానికి గురిచేసింది. ప్రస్తుతం హన్సిక తన సినీ కెరీర్‌పై దృష్టి సారించినట్లు సమాచారం.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మన మండలం కేంద్రంలో నిర్వహించిన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. దివంగత మహానేత లిడాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిలి గారి విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండాను ఎగరవేసి ఆయన ఆశయాలను మరోసారి స్మరించుకోవడం జరిగినది. పేద ప్రజల సంక్షేమం కోసం మహానేత చూపిన మార్గంలో మన పార్టీని ముందుకు తీసుకుపోతున్న మాజీ ముఖ్యమంత్రివర్యులు లిశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిలి గారికి, మాజీ మంత్రివర్యులు లిశ్రీ డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలి గారికి, గౌరవ పార్లమెంటు సభ్యులు లిశ్రీ పెద్దిరెడ్డి వేంకటమిధున్ రెడ్డిలి గారికి అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి మీ అందరి సహాయ సహకారాలు ఇదే విధంగా కొనసాగాలని కోరుకుంటున్నాము.

# కోరుట్ల,మెట్‌పల్లిలో స్కానింగ్ సెంటర్ల ప్రారంభం





- మహిళల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్

**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల – మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు.

### ఆసుపత్రుల్లోనే ఆధునిక పరీక్షలు

ఈ సందర్భంగా ఆసుపత్రిలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం ప్రారంభించిన హెచ్‌పీవీ (హ్యూఎ) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించి, మహిళలు మరియు యువతులు దీని గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు అనేక పరీక్షలు చేయించుకోవడానికి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు కొత్తగా ప్రారంభించిన స్కానింగ్ సెంటర్ల ద్వారా స్థానికంగానే పరీక్షలు చేయించుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల పేద, మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని అన్నారు.

### మహిళల ఆరోగ్య రక్షణకు వ్యాక్సిన్

మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రిలో హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ వ్యాక్సిన్ మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ (జవతీజఅఝశ్రీ ఝఅఎవతీ) వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ముఖ్యంగా యువతులు మరియు మహిళలు ఈ వ్యాక్సిన్ గురించి అవగాహన పెంచుకుని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

### ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా నాణ్యమైన వైద్య సేవలు పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వెల్లడించారు.

# అత్యవసరలో రక్తదానం చేసిన హనుమాన్ దీక్షాస్వామి

- మెట్‌పల్లిలో మహిళకు ప్రాణాధారంగా నిలిచిన యువకుడు
- ఎండను లెక్కచేయకుండా వెంటనే స్పందించి రక్తదానం



**నేటి సాక్షి - మెట్‌పల్లి,( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి పట్టణంలో ఒక మహిళకు అత్యవసర సమయంలో రక్తదానం చేసి హనుమాన్ దీక్షలో ఉన్న స్వామి మానవత్వాన్ని చాటుకున్నారు. మెట్ పల్లి పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అనే మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం 'ఏ పాజిటివ్' రక్తం అవసరమైంది. దీంతో పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాతల కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు.

### వెంటనే స్పందించిన రక్తదాత

ఈ సమాచారం అందుకున్న ఆక్టివ్ బ్లడ్ డోనర్ కర్నాల గౌతమ్ స్వామికి ఉదయ్ కుమార్ సమాచారం అందించగా, ఆయన వెంటనే స్పందించారు. ఆ సమయంలో హనుమాన్ దీక్షలో ఉన్నప్పటికీ పరిస్థితి అత్యవసరమని తెలుసుకుని ఆలస్యం చేయకుండా బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసి మహిళకు ప్రాణాధారంగా నిలిచారు.

### మానవత్వానికి నిదర్శనం

తీవ్రమైన ఎండలో హనుమాన్ దీక్షలో ఉండి కూడా అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే స్పందించి రక్తదానం చేసిన కర్నాల గౌతమ్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు మరియు స్నేహితులు అభినందించారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడటం నిజమైన మానవత్వానికి నిదర్శనమని వారు కొనియాడారు.

# కళాభారతిలో కొనసాగుతున్న...

- జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటక పోటీలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** సాంస్కృతిక కళాకేంద్రం మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న "నందినీ అవార్డ్స్-2026 జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటక పోటీలు, మరియు నృత్యోత్సవాలు 4వ రోజు గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్తలు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, గొల్ల రామశేఖర్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నాటక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ, ఢిల్లీకి చేరిన మిర్యాలగూడ ఖ్యాతి దీనికి విశేష కృషి చేస్తున్న మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, సెక్రటరీ పులి కృష్ణమూర్తి శర్మ, కో-శాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, శ్రమ వెలకట్టలేనిదన్నారు. మిర్యాలగూడకు ఇంతటి ఖ్యాతిని అందించిన కళాకారులకు ఏమిచ్చినా తక్కువే అవుతుంది, రేపటి తరానికి ఈ నాటికలు కనుమరుగు కాకుండా ఉచిత నటనకు సంబంధించిన తరగతులు ప్రారంభించాలని, అందుకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ముందుగా పాటల పోటీలను నిర్వహించి, అనంతరం నాటికల ప్రదర్శన నిర్వహించారు. నాటికల అనంతరం నటీనటులకు.. నిర్వాహకులకు పారితోషకంతో పాటు షీల్డు లను, ప్రశంసా పత్రాలను అందజేశారు. నాటకాల్లో చెరిగిపోని చిరునామా" సాంఘిక నాటిక హర్ష క్రియేషన్స్, విజయవాడ, "నీళ్ళు నీళ్ళు" సాంఘిక నాటిక నటరాజ డ్రమటిక అసోసియేషన్, పెందుర్తి, విశాఖపట్నం, "వివాహ బంధం" సాంఘిక నాటిక మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్, వరంగల్. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, వీర ప్రతాప్, కందుకూరి సుదర్శన్, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విజయమే పాఠశాల గౌరవం

### మార్కెట్ కమిటీ ఛైర్మన్ వీరుపాక శ్రీనివాసరెడ్డి.

### పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ..



**నేటి సాక్షి గజ్వేల్ :** కొండపాక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లను, పెన్నులను కొండపాక మార్కెట్ కమిటీ ఛైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మన పాఠశాలను మొదటి స్థానంలో నిలబెట్టాలని కోరారు.విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని అధిగమించి, ప్రశాంతంగా, ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గౌతమి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేసిన ఛైర్మన్ శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "మత్తు పదార్థాలపై కెఎన్ఎం విద్యార్థుల ర్యాలీ"




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం 6వరోజు మండల పరిధిలోని గూడూరు మరియు కృష్ణాపురం గ్రామాలలో గురువారం మత్తు పదార్థాలు మరియు మాదకద్రవ్యాల వినియోగం వల్ల, ఉత్పన్నమయ్యే దుష్ప్రభావాల గూర్చి, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు ఏ విధంగా దూరంగా ఉండాలో తెలియచెప్పు, అదేవిధంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి, నాగరాజు, డాక్టర్ రవీందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శ్రీను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీనివాసరావు, స్వప్న మరియు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్ నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ



**నేటి సాక్షి సిరిసిల్ల (శివకుమార్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు.ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పది తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

### మండల ఏంఈఓ పోదేం మేనక



**నేటిసాక్షి, ములుగు ప్రతినిధి :** మంగపేట మండలంలోని 14 మార్చి 2026 నుంచి ఎస్ ఎస్ సి పబ్లిక్ ఎగ్జామినేషన్ 2025 26 సంవత్సరానికి జడ్పిహెచ్ఎస్ రాజుపేట సెంటర్ నందు 97 మంది విద్యార్థులు జడ్పీహెచ్ఎస్ మంగపేటకు 133 మంది అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ కమలాపురం సెంటర్ కు 150 మంది విద్యార్థులు మొత్తంగా 280 మంది విద్యార్థులు మన మంగపేట మండలంలోని అన్ని పాఠశాలలో కలుపుకొని పబ్లిక్ ఎగ్జామ్ రాయబోతున్నారు వారందరికీ మండల విద్యాశాఖ పక్షాన ఆల్ ద బెస్ట్ తెలియజేస్తూ ఈ ఎగ్జామ్స్ సెంటర్లో ప్రతి రూములో వెలుతురు గాలి త్రాగునీరు విద్యార్థులకు మూత్రశాలలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగినది ఎగ్జామ్ హాల్ లో విద్యార్థులకు అందుబాటులో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు ఎగ్జామ్స్ సెంటర్ జరుగు పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ కూడా ఉంటుందని ఎగ్జామ్స్ సెంటర్ కు విద్యార్థులు 8 30 వరకు హాజరుకావాలని మండల విద్యాశాఖ అధికారిని పొడెం మేనక ఒక ప్రకటనలో తెలియజేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI


# సాంఘిక సంక్షేమ గురుకులాల్లో అవినీతి ఆరోపణలు

- ఉన్నత న్యాయస్థాన న్యాయ విచారణకు డిమాండ్
- ప్రవేశ పరీక్షల ఫీజుల మిగులు సొమ్ములో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు
- అక్రమ పదోన్నతులపై స్వతంత్ర విచారణ సంఘం ఏర్పాటు చేయాలి
- అవినీతి నిరూపితమైతే కఠిన చర్యలు తీసుకోవాలి
- రిజర్వేషన్ల పరిరక్షణ పోరాట సంస్థ జాతీయ అధ్యక్షులు కర్రె రవీందర్

**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో అవినీతి, అక్రమ వసూళ్లు మరియు అక్రమ పదోన్నతులు జరిగినట్లు వస్తున్న ఆరోపణలపై స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని రిజర్వేషన్ల పరిరక్షణ పోరాట సంస్థ జాతీయ అధ్యక్షులు కర్రె రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల మాధ్యమాలలో, ముఖ్యంగా ప్రముఖ పత్రికల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పారదర్శక దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### విద్యా సంస్థలపై అనుమానాలు

సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు పేద మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ముఖ్యమైన సంస్థలని, అలాంటి సంస్థల్లో అవినీతి ఆరోపణలు రావడం ఆందోళనకరమని రవీందర్ పేర్కొన్నారు. విద్యార్థుల కోసం నిర్వహించే వివిధ ప్రవేశ పరీక్షల నిర్వహణలో వసూలైన ఫీజుల మిగులు సొమ్ములో అక్రమాలు జరిగాయని ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు.

### అక్రమ వసూళ్లు, పదోన్నతులపై విమర్శలు

సహాయ కార్యదర్శి స్థాయి నుండి ఉప కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కార్యదర్శి స్థాయిల వరకు లక్షలాది రూపాయలు పంచుకోవడం, అక్రమ వసూళ్లు చేయడం, నిధుల దుర్వినియోగం జరిగాయన్న ఆరోపణలు వెలుగులోకి రావడం ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో అనుమానాలు కలిగిస్తున్నాయని రవీందర్ అన్నారు. అలాగే నియమావళిని ఉల్లంఘించి సహాయ కార్యదర్శి స్థాయి నుండి ఉప కార్యదర్శి పదవులకు అక్రమంగా పదోన్నతులు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు.

### ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో విచారణ

ఈ వ్యవహారంపై ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో స్వతంత్ర విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి లేదా అక్రమాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని వారిని సేవల నుండి తొలగించడంతో పాటు అక్రమంగా సంపాదించిన నిధులను ప్రభుత్వానికి తిరిగి వసూలు చేయాలని కోరారు.

### పారదర్శకంగా ప్రవేశ పరీక్షలు

భవిష్యత్తులో గురుకులాల్లో ప్రవేశ పరీక్షలను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఎటువంటి ప్రవేశ పరీక్ష ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని రవీందర్ సూచించారు. అక్రమంగా పదోన్నతులు పొందిన ఉప కార్యదర్శులను వెంటనే పాత హోదాకు తిరిగి పంపించి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు

ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ముఖ్యంగా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని రిజర్వేషన్ల పరిరక్షణ పోరాట సంస్థ జాతీయ అధ్యక్షులు కర్రె రవీందర్ హెచ్చరించారు.

# మున్సిపల్ బడ్జెట్ సమావేశంపై అభ్యంతరం

- నిబంధనల ప్రకారం సమావేశం నిర్వహించాలంటూ వినతి
- కేవలం రెండు రోజుల ముందే ఎజెండా పంపడంపై అసంతృప్తి
- మున్సిపల్ చట్టం ప్రకారం ఏడు రోజుల ముందే సమాచారం ఇవ్వాలంటూ డిమాండ్

**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** మున్సిపల్ బడ్జెట్ సమావేశం నిర్వహణలో నిబంధనలు పాటించలేదని ఆరోపిస్తూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)కు మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ అన్నం లావణ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గడ్డమీది పవన్ లు సంయుక్తంగా వినతిపత్రం సమర్పించారు. మార్చి 13, 2026న నిర్వహించనున్న మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి సంబంధించిన ఎజెండా కాపీపై మార్చి 9 తేదీ ముద్రించినప్పటికీ, వాస్తవానికి మార్చి 10న సాయంత్రం 5.50 గంటలకు మాత్రమే సభ్యులకు పంపించారని వారు పేర్కొన్నారు.

### నిబంధనలు పాటించలేదన్న ఆరోపణ

మున్సిపల్ చట్టం ప్రకారం బడ్జెట్ సమావేశం నిర్వహించాలంటే కనీసం ఏడు రోజుల ముందుగానే గౌరవ సభ్యులకు సమాచారం ఇవ్వాలని, అయితే ఈ నిబంధనలను పట్టించుకోకుండా కేవలం రెండు రోజుల ముందే ఎజెండా పంపించడం సరైన విధానం కాదని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కౌన్సిల్‌లో ఉన్న సభ్యుల్లో చాలా మంది కొత్తవారని, వారికి బడ్జెట్‌పై సమగ్రంగా అధ్యయనం చేయడానికి తగిన సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు.

### పట్టణ అభివృద్ధి దృష్ట్యా సరైన ప్రక్రియ అవసరం

ఇంత పెద్ద పట్టణ అభివృద్ధి కోసం రూపొందించే బడ్జెట్‌ను త్వరతరగా సిద్ధం చేసి, మున్సిపల్ చట్టానికి విరుద్ధంగా సమావేశం నిర్వహించడం సరికాదని వారు పేర్కొన్నారు. కౌన్సిల్ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి సమావేశాన్ని నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం సమంజసం కాదని అభిప్రాయపడ్డారు.

### నిబంధనల ప్రకారం సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి

గౌరవ సభ్యుల సలహాలు, సూచనలు మరియు సహకారంతో పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ చట్టం ప్రకారం సరైన విధానంలో సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు అదనపు కలెక్టర్‌ను కోరారు. ఈ వినతిపత్రం ప్రతిని జిల్లా కలెక్టర్‌కు కూడా పంపినట్లు తెలిపారు.

# గ్రామాల్లో కల్తీ కిరాణా సరుకుల దందా..!

- నూనెలు, పప్పులు, సబ్బులు తదితర వస్తువుల్లో నాసిరకం నాణ్యత...
- బ్రాండ్ పేర్లతో తక్కువ నాణ్యత సరుకులు అమ్ముతున్నారన్న ఆరోపణలు...








**నేటి సాక్షి, మునగాల( పాముల రాఘవేందర్):** మునగాల మండలంలోని పలు గ్రామాల్లో కిరాణం వ్యాపారస్తులు నిత్యావసర వస్తువుల పేరుతో నాసిరకం నాణ్యత గల సరుకులు విక్రయిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెలు, పప్పులు, సబ్బులు, ఇతర కిరాణా సరుకులను ప్రముఖ కంపెనీల పేర్లు చెబుతూ తక్కువ నాణ్యత గల వస్తువులు అమ్ముతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఉన్న కొన్ని దుకాణాల్లో చవక ధరల పేరుతో నాణ్యత లేని సరుకులు విక్రయించడంతో ప్రజలు మోసపోతున్నారని స్థానికులు చెబుతున్నారు. వంట నూనె ప్యాకెట్లపై స్పష్టమైన వివరాలు లేకుండా, నాణ్యత ప్రమాణాలు లేని వస్తువులు కూడా విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో గ్రామ ప్రజలు తెలియకుండానే నాసిరకం సరుకులు కొనుగోలు చేస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా వంట నూనెలు, పప్పులు వంటి ఆహార పదార్థాల్లో కల్తీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఇలాంటి నాసిరకం ఆహార పదార్థాలు వాడటం వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లో నిత్యావసర వస్తువుల విక్రయంపై సంబంధిత ఆహార భద్రత అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నాణ్యత లేని వస్తువులు విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

అలాగే ప్రజలు కూడా సరుకులు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. ప్యాకెట్‌పై తయారీ తేదీ, గడువు తేదీ, నాణ్యత గుర్తులు వంటి వివరాలు పరిశీలించి మాత్రమే కొనుగోలు చేయాలని చెబుతున్నారు. అనుమానాస్పదంగా కనిపించే వస్తువులను కొనకుండా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. గ్రామాల్లో నాసిరకం, కల్తీ సరుకుల విక్రయం కొనసాగితే ప్రజల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా నష్టం కలుగుతుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే అధికారులు వెంటనే స్పందించి గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి కల్తీ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.

# విద్యార్థులకు పెన్నులు, పరీక్షా ప్యాడ్ల పంపిణీ

### విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమం

### సైనిక్ ఫౌండేషన్ సహకారంతో పంపిణీ



**నేటి సాక్షి - మెట్‌పల్లి,( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి పట్టణంలో పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. త్వరలో ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని 15వ వార్డులోని చావిడి వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష-రాకేష్ ఆధ్వర్యంలో, సైనిక్ ఫౌండేషన్ సహకారంతో పెన్నులు మరియు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు అరిగెల రాకేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఉందని అన్నారు. విద్య ద్వారా వ్యక్తికి సమాజంలో గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. పరీక్షలు కేవలం మార్కులను కొలిచే సాధనాలు మాత్రమే కాకుండా విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదలను పరీక్షించే సమయమని తెలిపారు.

### ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే గానీ, జీవితమే పరీక్ష కాదని చెప్పారు. ఫలితాల గురించి ఆందోళన చెందకుండా కృషిపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అరిగెల రాకేష్‌తో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను నియంత్రించండి

### ప్లాస్టిక్ కవర్లను వాడకూడదంటూ ప్రజలకు అవగాహన సదస్సు.....




**నేటి సాక్షి,నారాయణపేట, (ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని మరికల్ పోలీస్ స్టేషన్లో ప్లాస్టిక్ కవర్లను నియంత్రించాలంటూ ప్రజలకు అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ సీఐ భగవంతు రెడ్డి మాట్లాడుతూ వాడకూడదంటూ కోరారు. ప్లాస్టిక్ కవర్ల నుండి ప్రజల ఆరోగ్యాలు ఇబ్బందుల గురవుతారన్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లను నియంత్రించాలని కోరారు. అవగాహన సదస్సు కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాములు, మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, మరికల్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎకోక్లబ్ ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన...

### విద్యార్థులకు పూర్తి స్థాయిలో వివరణ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్ జిసి) సూచనల మేరకు నాగార్జున గవర్నమెంట్ కళాశాల ఏకో క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ధండెంపల్లి గ్రామంలో వ్యర్థాల నిర్వహణ కేంద్రానికి విద్యార్థులతో కలిసి, ఫీల్డ్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్స్ డా.పరంగి రవి, డా.ఏ. శ్రీనివాసులు, సీఓఈ డా.డి. మునుస్వామి మరియు అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా. బత్తిని నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏకో క్లబ్ కన్వీనర్ వి. శిరీష మాట్లాడుతూ, వ్యర్థాలను సరైన విధంగా వర్గీకరించడం చాలా అవసరమని తెలిపారు. ఇంటి వద్దే తడి వ్యర్థాలు మరియు పొడి వ్యర్థాలను వేరు చేయడం ద్వారా, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని చెప్పారు. అలాగే "రెడ్యూస్, రీ యూస్, రీసైకిల్ " విధానాన్ని పాటించడం ద్వారా వ్యర్థాలను ఉపయోగకరమైన వనరులుగా మార్చుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా తడి వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చి, వ్యవసాయం మరియు తోటలలో ఉపయోగించవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫీల్డ్ విజిట్ అధికారి సూర్యకిరణ్ మరియు జిల్లా స్వచ్ఛ భారత్ సమన్వయకర్త మొయినుద్దీన్ వ్యర్థాల వర్గీకరణ ప్రక్రియను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఈ ఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులు వ్యర్థాల నిర్వహణపై ప్రాయోగిక అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఏకో క్లబ్ సభ్యులు కె. శివరాణి, డా.పి. సిద్ధేశ్ గౌడ్, డా.డి. కృష్ణ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన తాళ్లపల్లి మహేష్ గౌడ్ ఇటీవల చనిపోగా, మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, మాజీ వైస్ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పలువురు దాతల సహకారంతో రూ. 45వేలు అందజేశారు. ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు భీరం మహేశ్వరీ, కనపర్తి చంద్రశేఖర్, వార్డు సభ్యులు గోనెల స్వప్న-సది, కుంభం లక్ష్మి-అశోక్, బోయిని సంగీత-సతీష్, పోతుగంటి అనిల్, కొర్రి వంశీ, బావండ్ల ప్రవీణ్, బోయిని శంకరయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

### రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు మునిగంటి తిరుపతి



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన సంఘాల రాష్ట్ర నాయకుడు మునిగంటి తిరుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రాష్ట్ర యువజన సంఘం నాయకుడు మునిగంటి తిరుపతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ ధరలు పెంపుతో సామాన్య ప్రజలపై భారీ భారం పడిందని విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కందాల నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జమ మసీద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్




**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రం లో నీ జమ మజీద్ సొసైట్ అధ్యర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపవాసం ఉన్న ప్రతి ఒక్కరు సమరస్యం తో జరుపుకునే రామ్ జన్ మాసం లో ప్రతి ముస్లిం సోదరులు చిన్న పెద్ద తరతమ్యం లేకుండా కఠోర మైన దీక్ష లో పాల్గొంటారనీ అందువల్లే నే ఇఫ్తార్ విందు ను ఏర్పాటు ను చేయడం జరుగుతుంది. ఈరోజు నుచ్చి ఐదు రాత్రులు పవిత్రమైన వీ ఈ కార్యక్రమం లో ముస్లిం మత పెద్దలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

13-03-26 Neti Sakshi 1.D_Layout 1 3/13/2026 8:14 AM Page 5



# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

- కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం
- పి.యం.శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పదో తరగతి తల్లిదండ్రుల సమావేశం
- పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం, ఆహారంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచన



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలోని పి.యం.శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం పాల్గొని తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగనున్నాయని ఆయన తెలిపారు.

**పరీక్షల మధ్య కూడా ప్రత్యేక తరగతులు**

పరీక్షల మధ్య ఉన్న విరామ రోజుల్లో కూడా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని మండల విద్యాధికారి తెలిపారు. విద్యార్థులు అన్ని తరగతులకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్, త్రాగునీరు, ఆరోగ్య సిబ్బంది వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

**ఆరోగ్యం, ఆహారంపై జాగ్రత్తలు**

విద్యార్థులు పరీక్షల సమయంలో ప్రణాళికాబద్ధంగా చదివేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని నరేశం సూచించారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉండేందుకు పోషక విలువలు కలిగిన ఆహారం ఇవ్వాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉంచాలని తెలిపారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, ఉపాధ్యాయులు సంతోష్, సుమలత, అరుణ, నాగరాజు, సి.ఆర్.పీలు పి. గంగాధర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పేదకు సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగం

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్
- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ..షాది ముబారక్ చెక్కుల పంపిణీ
- రూ.75,08,700 విలువైన 75 చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణంతోపాటు..మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ..షాది ముబారక్ పథకాల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.75,08,700 విలువగల 75 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

**పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మీ-షాది ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.

**కసీఆర్ కిట్ పథకం దేశానికి ఆదర్శం**

అలాగే గర్భిణీ స్త్రీలు మరియు పసిబిడ్డల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు.

# చెత్తను శాస్త్రీయ విధానంలో నిర్వహించాలి

- పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు
- కోరుట్లలో శ్మశానవాటిక, డంపింగ్ యార్డ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్






**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కోరుట్ల పట్టణంలో పారిశుధ్య పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని డంపింగ్ యార్డ్, శ్మశానవాటికతో పాటు పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చాలని సూచించారు. చెత్తను సమయానికి సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడంతో పాటు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ చెత్త వేరు చేసే విధానం, చెత్త నిర్వహణ పద్ధతులు మరియు పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అధికారులతో చర్చించారు. చెత్తను శాస్త్రీయ విధానంలో నిర్వహిస్తూ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే డంపింగ్ యార్డ్ పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని శ్మశానవాటికను సందర్శించి అక్కడ ఉన్న నీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు, పరిసరాల పరిశుభ్రత మరియు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రజలు ఉపయోగించే ప్రదేశం కావడంతో అవసరమైన సదుపాయాలను మెరుగుపర్చాలని, శ్మశానవాటికలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజా పాలన-ప్రగతి కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ సిబ్బందిసంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బాయ్స్ హై స్కూల్‌లో విద్యార్థులకు హామీ

- 99 రోజుల కార్యాచరణలో ఏడో రోజు కార్యక్రమం
- విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు

**నేటి సాక్షి - మెట్‌పల్లి, ( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏడో రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని మొదటి వార్డు బాయ్స్ హై స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, కౌన్సిలర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం త్వరలో జరగబోయే పదో తరగతి బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ తోపాటు కౌన్సిలర్లు పలు సలహాలు, సూచనలు అందించారు.పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, కౌన్సిలర్లు ఎగ్జామ్ ప్యాడ్లు మరియు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు సరిగా లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల సిబ్బంది తెలియజేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ సమస్యను వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న భోజనశాలను కూడా మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పరిశీలించి అక్కడి సదుపాయాలపై సమాచారం తీసుకున్నారు.



# ఉయ్యాల కొండయ్య మృతి..

**అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూత..**

**ఎర్ర జెండా రాజకీయ రంగానికి తీరని లోటు..**




**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్):** మునగాల మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు, ఉయ్యాల కొండయ్య ( 70 ) బుధవారం రాత్రి 7:00 గం" కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కోదాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతితో నరసింహుల గూడెం ప్రజలలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఉయ్యాల కొండయ్య సిపిఎం పార్టీలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన పేరు నిలిచింది. రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు నిర్వహిస్తూ ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ప్రజలతో సన్నిహితంగా మెలిగి సేవలందించిన ఆయన గ్రామ రాజకీయంతో పాటు మండల స్థాయిలో కూడా గుర్తింపు పొందారు. ఆయన 25 సంవత్సరాలు వార్డు మెంబర్ గా, కల్లు గీత సొసైటీ ప్రెసిడెంట్ గా, పిఎసిఎస్ డైరెక్టర్ గా పనిచేసిన సమయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఉయ్యాల కొండయ్య మృతిపై పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతూ నివాళులు అర్పించారు. రాజకీయ రంగంలో సుదీర్ఘ కాలం సేవలందించిన ఉయ్యాల కొండయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మాది వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, కోలిశెట్టి యాదగిరి రావు, జూలకంటి విజయలక్ష్మి, కోట గోపి, షేక్ సైదా, కొండారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# కంట్లో కారం చల్లి దారి దోపిడీ..

**తులం బంగారు చైన్, రూ. వెయ్యి అపహరణ..**



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** కంట్లో కారం చల్లి తులం బంగారు గొలుసుతో పాటు రూ. వెయ్యి అపహరించిన ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నేదునూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గన్నేరువరం మండలం గుండ్లపల్లె గ్రామానికి చెందిన తమ్మనవేణి కొమురయ్య తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో ఆర్ఎంపీగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి తన పనులు ముగించుకొని, బైక్పై గుండ్లపల్లె ఎక్స్‌రోడ్ దగ్గరున్న ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఓ వ్యక్తి లిఫ్ట్ అడగ్గా, అతడిని ఎక్కించుకునేందుకు బైక్ ఆపాడు. దీంతో అతడు కంట్లో కారం చల్లగా.. మరో వ్యక్తి వెనక నుంచి వచ్చి ఎటూ కదలకుండా గట్టిగా పట్టుకున్నాడు. వారిద్దరు కలిసి మెడలో ఉన్న తులం బంగారు గొలుసు, జేబులోని వెయ్యి రూపాయలు లాక్కొని, తలపై గట్టిగా కొట్టి పరారయ్యారు. బాధితుడు కొమురయ్య ఫిర్యాదుమేరకు గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎల్ఎండీ ఎస్ఐ అన్వర్ తెలిపారు.

# కోరుట్లలో ప్రభుత్వ ఇఫ్తార్ విందు

**ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ హాజరు**



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** రంజాన్ మాసం సందర్భంగా కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. గురువారం పట్టణంలోని గడిబురుజు వద్ద ఉన్న ఏజేఎం ఫంక్షన్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ ఇఫ్తార్ విందుకు హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు.

**సోదరభావానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు**

రంజాన్ మాసం పవిత్రతను గుర్తుచేసుకుంటూ నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్ష అనంతరం ప్రార్థనలు నిర్వహించి సమిష్టిగా ఇఫ్తార్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ రంజాన్ మాసం శాంతి, సౌహార్దానికి ప్రతీక అని పేర్కొంటూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే



**నేటి సాక్షి, కొమురం భీం ఆసిఫాబాద్:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆసిఫాబాద్ పట్టణంలోని "ఎ రోజ్ గార్డెన్" లో ముస్లిం సోదరుల కోసం అధికారికంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హరిత, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విఠల్, ఏఎస్పీ చిత్తరంజన్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం మహిళలకు రంజాన్ సందర్భంగా లిలితోఫా (గిఫ్ట్)లిలిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి. అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, వివిధ శాఖల అధికారులు, రాజకీయ నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# కారును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

**కోరుట్ల కొత్త బస్ స్టాండ్ అవుట్ గేట్ వద్ద ప్రమాదం**

**బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని స్థానికుల ఆరోపణ**






**నేటి సాక్షి - కోరుట్ల( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలో గురువారం ఆర్టీసీ బస్సు వెనుకనుండి కారును ఢీకొన్న ప్రమాద సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ అవుట్ గేట్ వద్ద జరిగిన ఈ ప్రమాదంలో కారుకు తీవ్ర నష్టం సంభవించగా, అందులో ప్రయాణిస్తున్న వారు అదృష్టవశాత్తూ ఎలాంటి గాయాలు లేకుండా బయటపడటం ఊరట కలిగించింది. స్థానికుల వివరాల ప్రకారం..కోరుట్ల ఆర్టీసీ బస్ స్టాండ్ అవుట్ గేట్ నుండి బయటకు వస్తున్న వరంగల్-1 డిపోకు చెందిన టీఎస్ 24 జెడ్ 0941 నెంబరు గల ఆర్టీసీ బస్సు ట్రాఫిక్‌లో నెమ్మదిగా ప్రయాణిస్తున్న టీఎస్ 09 ఈపీ 4239 నెంబరు గల కారును వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ప్రమాదంలో కారుకు భారీగా నష్టం జరిగినప్పటికీ కారులో ఉన్న వారు ప్రాణాపాయం లేకుండా బయటపడటం అదృష్టకరమని స్థానికులు తెలిపారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కూడా ఆర్టీసీ బస్సులు వేగంగా నడపడం, సరైన దూరం పాటించకుండా వాహనాలను నడపడం వల్ల తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బస్ స్టాండ్ అవుట్ గేట్లు, ట్రాఫిక్ జంక్షన్లు వంటి ప్రాంతాల్లో డ్రైవర్లు మరింత జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. ఇటీవల కాలంలో ఆర్టీసీ డ్రైవర్ల వేగం, ఓవర్‌టేకింగ్, కనీస భద్రతా నిబంధనలు పాటించకపోవడం వంటి అంశాలపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని స్థానికులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు డ్రైవర్లపై పర్యవేక్షణ పెంచి, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కోరుట్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం కార్ డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదును నమోదు చేసి ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో అరగంటసేపు తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.!

# మ్యాథ్స్‌లో ప్రతిభ కనబరిచిన ఎస్పీఆర్ స్కూల్ విద్యార్థిని శివాన్షిక




**నేటిసాక్షి మిర్యాలగూడ :** జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ వారు ఇటీవల హైదరాబాదులో సెకండ్ లెవెల్ లో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షలో దామరచర్ల మండల కేంద్రంలోని స్థానిక ఎస్ పిఆర్ స్కూలుకు చెందిన 3వ తరగతి విద్యార్థిని సోమ శివాన్సిక తండ్రి బిక్షం రెడ్డి జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నందుకుగాను బుధవారం హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ లో ఐబిఆర్ ఫౌండర్ రామకృష్ణ, మిస్ ఇండియన్ సుహాసిని, చైల్డ్ సైకాలజిస్ట్ సిరి పూజ, నేషనల్ రైఫిల్స్ షూటర్ డాక్టర్ భువనేశ్వరి చేతుల మీదుగా ప్రశంస పత్రము మరియు మెమొంటో అందించారు. అనంతరం విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న ఎస్పీఆర్ పాఠశాల యాజమాన్యం ను ఉత్తమ టీచర్ అవార్డుతో డైరెక్టర్ కంభంపాటి శ్రీనయ్యను నిర్వాహకులు సన్మానించారు. ఇట్టి విజయాని సాధించిన శివాన్షిక ను పాఠశాల డైరెక్టర్లు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, నాదెండ్ల అయ్యన్న కంబంపాటి శ్రీనయ్య, ప్రిన్సిపల్ స్వయంపాకల హరిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సునీత, షాయిని శ్రీలక్ష్మి, వనజ, అంజలి, డేవిడ్, సోనీ తేజశ్రీ, రమ్యలత, జానీ బేగం తల్లిదండ్రులు మరియు విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# పూర్వ విద్యార్థుల ఆదర్శం

**పాఠశాలకు కూల్ వాటర్ డబ్బాలు బహుమతి**

**నీటి సరఫరా చేయనున్న ఉప సర్పంచ్ పిట్టల రాజేశ్వరి శ్రీనివాస్**



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో కూల్ వాటర్ డబ్బాలను బహుమతిగా అందజేసిన ఘటన కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో ప్రశంసలు అందుకుంది. 2009-2010 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు కలిసి పాఠశాలకు అవసరమైన కూల్ వాటర్ డబ్బాలను అందజేశారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ కూల్ వాటర్ డబ్బాలను ఏర్పాటు చేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ డబ్బాలకు గ్రామ ఉప సర్పంచ్ పిట్టల రాజేశ్వరి శ్రీనివాస్ నీటి సరఫరా చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమవుతుందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ బహుమతిని అందించిన బర్కం వెంకటేష్, బర్కం ప్రణీత్, చల్ల ప్రశాంత్, చల్ల రాకేష్, పిట్టల గణేష్, చెక్కపెల్లి శివప్రసాద్, ఒరుగంటి గణేష్, పిట్టల అనిల్, కొత్తపల్లి రాజశేఖర్ తదితరులకు గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్, గ్రామ కార్యదర్శి, పాఠశాల యాజమాన్యం మరియు గ్రామ ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# వన్యప్రాణాల సంరక్షణ లో మీడియా పాత్ర కీలకము

- కొమరం భీమ్ జిల్లా లో మరో తడోబాల అందరము కలిసి కృషి చేస్తాం జిల్లా డి ఎఫ్ ఓ నీరజ్ కుమార్ టెబ్రీవాల్
- అడవులు వన్యప్రాణాలను కాపాడే బాధ్యత మన అందరిదీ ఎఫ్ డి ఓ అప్పయ్య



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి :** అడవులు వన్యప్రాణాల సంరక్షణలో మీడియా పాత్ర కీలకమని కొమరం భీమ్ ఆసిఫాబాద్ డి ఎఫ్ ఓ నీరజ్ కుమార్ టెబ్రీవన్ అన్నారు గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ రేంజ్ పరిధిలో మా కోడి ఇటిక్యాల పాడు సెక్షన్ లో అడవుల వన్యప్రాణాలు సంరక్షణపై మీడియా పాత్ర వర్క్ షాప్ లో ఆసిఫాబాద్ డి ఎఫ్ ఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు సిర్పూర్ రేంజ్ పరిధిలో లో 1000 ఎకరాల ప్లాంటేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపినారు ప్రాణహిత నది పరిసరాల ప్రాంతం కావడంతో పులులు ఆవాస ప్రాంతంగా ఇటిక్యాల పహాడ్ ఉందన్నారు మహారాష్ట్ర నుండి తడోబా అడవి ప్రాంతం నుంచి ఇటిక్యాల పహాడ్ వస్తున్నట్లు తెలిపినారు అడవుల సంరక్షణ అభివృద్ధి అటవీ అధికారుల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపినారు అనంతరం డి ఎఫ్ ఓ అప్పయ్య మాట్లాడుతూ పులులు ఆవాసాల కేంద్రంగా ఇటిక్యాల పహాడ్ ఉందని అడవుల సంపదను కాపాడాల్సింది బాధ్యత అందరిపై ఉందన్నారు కాగజ్నగర్ డివిజన్లో అటవీ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు ఆయన తెలిపినారు అటవీ అభివృద్ధి కి ప్రజలు సహకరించాలని కోరారు అలాగే అడవి జంతువులను నీరు అందే విధంగా బోర్లు వేస్తూ సోలార్ కరెంటుతో నీటి ఊటాలను నిర్మించడం జరిగింది బోర్లు వేస్తూ వాటి ద్వారా వచ్చే నీరు జంతువులకు ఉపయోగపడేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపినారు అడవిలో జంతువులు పక్షులు ఎప్పటికీ నీటి కొదవ పడకుండా పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు అలాగే కొన్ని ఊటాలు ప్రకృతి పరంగా ఉన్న వాటిని సద్వినియోగం చేసుకుంటున్నామని ఆయన తెలిపినారు మహారాష్ట్రలో తడోబా ప్రాంతం ఎలా అభివృద్ధి చెందిందో కాగజ్నగర్ డివిజన్లో ఇటిక్యాల పహాడ్ నో అలాగే అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి వెంకట్ ట్రైన్ ఐఎఫ్ఎస్సి ఆఫీసర్ భార్గవ్ సిర్పూర్ రేంజ్ అధికారులు ఎఫ్ ఆర్ ఓ ప్రవీణ్ కుమార్ బెజ్జూర్ రేంజ్ అధికారి ముసవీర్ డిప్యూటీ రేంజ్ అధికారి శ్రవణ్ కుమార్ కాగజ్నగర్ ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ మా కోడి సెక్షన్ ఆఫీసర్ మోహన్ రావు కాగజ్నగర్ డివిజన్ పరిధిలోని రేంజ్ అధికారులు అటవీ సిబ్బంది తదితరులు మరియు మీడియా మిత్రులు పాల్గొనడం జరిగింది

# మహావీర్ మెడికల్ కళాశాలలో మహిళా దినోత్సవం

- ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమెహ్రా.
- మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య.



**నేటి సాక్షి వికారాబాద్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో స్థానిక మహావీర్ మెడికల్ కాలేజీలో మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ముఖ్య అతిథిగా, వికారాబాద్ మునిసిపల్ చైర్మెన్ శ్రీమతి గడ్డం అనన్య గౌరవ అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు తమపై తాము నమ్మకాన్ని పెంచుకుని, ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు, చిన్నారులు వృద్ధుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే శక్తివంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. ప్రతి మహిళా తన హక్కులపై, తమ రక్షణ కోసం ఉన్న చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని, ముఖ్యంగా ఈవ్ టీజింగ్, సైబర్ వేధింపులు వేధింపుల నివారణకు 'షీ టీమ్స్' (షీ టీమ్స్ ) నిరంతరం నిఘా ఉంచుతాయని స్పష్టం చేశారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా తక్షణమే డైల్ 100 లేదా షీ టీమ్ నంబర్లకు సమాచారం అందించాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం ఎస్పీ విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళలు, పిల్లలు వృద్ధులపై జరిగే ఎలాంటి వేధింపులనైనా సహించబోమని, అన్యాయం జరిగినట్లు తమ దృష్టికి వస్తే బాధ్యతాయుతంగా స్పందిస్తామని విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, జిల్లా విద్యాశాఖాధికారి (డిఈఓ) రేణుకా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎం&హెచ్ఓ) స్వర్ణలత, జిల్లా సంక్షేమ అధికారి (డిడబ్ల్యుఓ) కృష్ణవేణి, మహిళా పిఎస్ ఇన్‌స్పెక్టర్ సరోజ, మహావీర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బాస్కర్ రాజు , షీ టీమ్ సిబ్బంది, వైద్య విద్యార్థినులు, జిల్లా పోలీస్ శాఖ లోని ఉమెన్ అధికారులు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులను విరమించుకోవాలి

**తపస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాదరావు**




**నేటి సాక్షి - జగిత్యాల టౌన్, (పూరెళ్ల బాపు ):** అసంబద్ధమైన, అశాస్త్రీయమైన తెలంగాణ విద్యా కమిషన్ సిపారసులను విరామించుకోవాలని జగిత్యాల జిల్లా తపస్ అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు కోరారు. తపస్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులపై గీత గ్రంధాలయం కేంద్రంగా గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసాద్ రావు మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి కమిషన్ ఇచ్చిన నివేదికపై ఉపాధ్యాయులతో చర్చించి అసంబద్ధమైన అశాస్త్రీయమైన నివేదికను తుంగలో తొక్కి ఉపాధ్యాయుల విద్యావంతుల సూచన మేరకు జాతీయ విద్యా విధానం అమలు చేయాలన్నారు. విద్యార్థుల్లో విద్యతో పాటుగా మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఉండే జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఉందని తెలంగాణ సమాజానికి, తెలంగాణ విద్యా కమిషన్ నివేదికకు శాస్త్రీయమైన సంబంధం లేదన్నారు. రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ ప్రాథమిక విద్య మాతృభాషలో జరిగే విధంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు సందెల్లి మల్హాల్ రావ్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, గడ్డం మైపాల్ రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్,జయసింహారావు, రాజేశ్వర్, రఘునందన్,శ్రీధర్, రజనీకాంత్, జొన్నల పూర్ణచందర్, మేడిశెట్టి రమేష్, తీగల శ్రీనివాస్, సిహెచ్ రమేష్, ప్రవీణ్ రావు, తిరుమల్ రెడ్డి, గంప శ్రీనివాస్, మూర్తి, ఆర్ శ్రీనివాస్, బోయిన్ చంద్రశేఖర్, నర్సింగరావు, కట్ట రామకృష్ణ, బట్టు కిరణ్, భోగ మల్లేశం, రఘుపతి రెడ్డి, తిరుమల్ రెడ్డి, జీవన్ రెడ్డి, జె శ్రీనివాస్, భరత్ రావు, కొలుమ శ్రీనివాస్, దేవరకొండ శ్రీనివాస్, చుక్క మల్లికార్జున్, దువ్వ రవీందర్, అశోక్, సింగం మహేష్, ప్రకాష్, నందు నాయక్ సభ్యులు పాల్గొన్నారు.

# కొక్కిరేణిలో కట్ట మైసమ్మ పోతురాజు విగ్రహాల ప్రతిష్ట



**నేటిసాక్షి, తిరుమలాయపాలెం (మెట్టు రుద్రరాజు):** మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో గురువారం ఘనంగా కట్ట మైసమ్మ పోతురాజు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామం లోని పెద్ద చెరువు కట్టపై నూతనంగా గ్రామస్తుల సహకారంతో నిర్మించిన గుడి లో కట్ట మైసమ్మ ఎదురుగా పోతురాజు విగ్రహాలను వేద పండితుల చేతుల మీదుగా వేదమంత్రాల తో మంగళ వాయిద్యాల మధ్య గ్రామస్తుల అందరి సమక్షంలో విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ కుటుంబ సమేతంగా హాజరై విగ్రహ ప్రతిష్టను తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొక్కిరేణి గ్రామానికి చెందిన మల్లెల వెంకటేశ్వర్లు.. భాగ్యమ్మ ఎలకొండ సాంబయ్య ... పద్మ గంట కృష్ణ నిర్మల దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో ఉండాలని గ్రామ ప్రజలందరినీ కట్టమైసమ్మ తల్లి పోతురాజు దీవెనలు ఉండాలని వారు అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ మాజీ జెడ్పిటిసి ఎల్లకొండ నాగేశ్వరరావు చావా వెంకట్రావు నంబూరు శేషు గద్దల నాగేశ్వరరావు చావా రాజేష్ సిరి గద్దె ఉపేందర్ గుగ్గిళ్ళ అంబేద్కర్ ఏలూరి వెంకట్రావు ఉలవ వీరభద్రం ఎలకొండ బుచ్చయ్య గద్దల మధు ఊడుగు ఉపేందర్ గుగ్గిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వరకట్న కేసులో నిందితుడికి ఆరు నెలల జైలు శిక్ష

- భార్యను వేధించి దాడి చేసిన భర్తపై కోర్టు కఠిన చర్య
- సాక్ష్యాల ఆధారంగా శిక్షవిధించిన జగిత్యాల న్యాయస్థానం

**నేటి సాక్షి - కథలాపూర్,( రాధారపు నర్సయ్య ):** వరకట్న వేధింపులకు గురిచేసి భార్యపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి జగిత్యాల కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన రోజాకు అదే గ్రామానికి చెందిన గంగాధర్‌తో 2001 సంవత్సరంలో వివాహం జరిగింది. వివాహం అనంతరం కొంతకాలం సవ్యంగా సాగిన దాంపత్య జీవితం తరువాత గంగాధర్ మద్యానికి బానిసై తరచూ భార్యను వేధించడం ప్రారంభించినట్లు కేసు వివరాలు వెల్లడించాయి. గంగాధర్ రోజాను తరచూ తిట్టడం, కొట్టడం చేస్తూ అదనంగా కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేసేవాడని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్త వేధింపులను తట్టుకోలేక రోజా తన ఇద్దరు పిల్లలను తీసుకుని రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో నివసిస్తున్న తన అమ్మమ్మ వద్దకు వెళ్లి అక్కడే ఉండసాగింది. జీవనోపాధి కోసం బీడీలు తయారు చేసుకుంటూ జీవనం కొనసాగించిందని తెలిసింది. ఈ క్రమంలో 2013 నవంబర్ 20న రోజా తన ఇంటి వద్ద ఉండగా అక్కడికి వచ్చిన గంగాధర్ ఆమెపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనను అడ్డుకునేందుకు వచ్చిన రోజా అక్క మరియు అమ్మమ్మలను కూడా నిందితుడు బెదిరించినట్లు సమాచారం. దీంతో తన ప్రాణానికి భయం ఉందని బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుడు గంగాధర్ (35)ను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం కేసును విచారించిన జగిత్యాల ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి శ్రీనిజ కోహిర్కర్ సాక్ష్యాలను పరిశీలించి నిందితుడిపై ఆరోపణలు రుజువు కావడంతో అతనికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

# నేరాల నివారణతో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు
- 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలు విజయవంతం చేయాలి
- రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలి



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లాలో నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే ఇప్పటికే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందేలా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న నేరాల స్వరూపం, వాటి పరిష్కార విధానం, పెండింగ్ కేసుల స్థితిగతులపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. గత నెలలో నమోదైన నేరాలపై సమీక్షించిన ఎస్పీ, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, తీవ్రమైన నేరాలు, సాధారణ నేరాలు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి నాణ్యమైన మరియు వేగవంతమైన పోలీస్ సేవలు అందించడం పోలీస్ శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. సివిల్ మరియు భూ వివాదాలకు సంబంధించిన కేసుల విషయంలో అనుసరించాల్సిన ప్రమాణిత విధానాలపై (ఎస్ఓపీ) పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని ఎస్పీ సూచించారు. సైబర్ నేరాలపై నమోదైన పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు నష్టపోయిన డబ్బులు తిరిగి అందేలా బ్యాంకు ఖాతాలను డీ-ఫ్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రాబోయే నేషనల్ లోక్ అదాలత్ (మార్చి 28, 2026) సందర్భంగా పరిష్కరించగల కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో ఉన్న వివిధ కేటగిరీల హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని ఎస్పీ సూచించారు. జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి జరిగే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను అరికట్టాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణలో పోలీస్ శాఖ తరపున చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఎస్పీ తెలిపారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇటీవల జరిగిన మహాశివరాత్రి, ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెద్దపూర్ జాతర వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషిని ఎస్పీ అభినందించారు. అదే విధంగా రాబోయే రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలు కూడా శాంతియుతంగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పాఠశాలను ప్రారంభించిన సీతక్క

**విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం మంత్రి సీతక్క**





**నేటిసాక్షి, ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని గుర్రాలబావిలోని ఎంపీపీఎస్ గుర్రాల బావి కంటైనర్ పాఠశాలను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శ్రీ శిశు సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అనంతరం మాట్లాడుతూ విద్య మనిషి జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుందని అడవిలో జీవిస్తున్న గిరిజన వాసులు కూడా ఉన్నతమైన విద్యను అభ్యాసం చేయాలని సంకల్పంతో 15 లక్షల రూపాయల నిధులతో పాఠశాల భవనం ఏర్పాటు చేశామన్నారు.విద్య లోపం అనేది సమాజంలో ఒక పెద్ద సమస్య.విద్య లోపానికి కారణాలు పేదరికం. విద్య అందుబాటులో అవగాహన లేవకపోవడం. ప్రభుత్వం ప్రజల సహకారంతో విద్య లోపాన్ని లేకుండా చేయుటకు ఎంతటి కృషి నైన చేస్తానని తెలిపారు. పాఠశాల ప్రారంభోత్సవం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర,ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా మండల యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొనడం అదృష్టం

**మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లిలో ఇఫ్తార్ విందు**





**నేటి సాక్షి గజ్వేల్:** సిద్ధిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లిలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులు పవిత్రంగా ఆచరించే రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆరంభం నుంచి సెక్యులర్ సిద్ధాంతాలను పాటిస్తూ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తోందని తెలిపారు. మత సామరస్యాన్ని పెంపొందించే ఇలాంటి ఇఫ్తార్ విందుల్లో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటూ ముస్లింలు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసాలు పాటించడం ఎంతో గొప్ప సంప్రదాయమని ఆయన పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు పవిత్ర ఖురాన్ పఠిస్తూ దేశంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కలగాలని ప్రార్థిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదుల అభివృద్ధి మరియు మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, రమేష్ నాయక్, నరసింహారెడ్డి, ఉపేందర్ రెడ్డి, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, గాడి పల్లి శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్ రెడ్డి, నెమటూర్ రంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు మామ షరీఫ్ మహమ్మద్ అజ్గర్, ఎర్రవల్లి గ్రామ ముస్లిం సోదరులు తదితర పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మహమ్మద్ అంజాద్ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అభినందించి, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని పలువురు నాయకులు పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో గజ్వేల్ పట్టణంలోని మదీనా మజీద్ లో ఏర్పాటు చేయనున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పాల్గొంటున్నారని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కోరారు.



# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**మండల విద్యాధికారి ప్రభాకర్**

**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాధికారి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ధర్మారం మండలం నుండి ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల, కేజీబీవీ మరియు ఆదర్శ పాఠశాలల నుండి మొత్తం 710 మంది విద్యార్థులు ఇందులో 319 బాలురు, 391 మంది బాలికలు పదో తరగతి పరీక్షకు హాజరు కాబోతున్నారని వీరికి గాను మండలంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మారం, తెలంగాణ ఆదర్శ పాఠశాల ధర్మారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది మేడారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొంగతుర్తి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మల్లాపూర్ ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. ఈ పరీక్షలు మార్చి 14,2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించబడతాయని తెలిపారు. కావున విద్యార్థులు విధిగా 30 నిమిషాల ముందుగా అనగా తొమ్మిది గంటల వరకే పరీక్ష కేంద్రాలు చేరుకోవాలని అన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

# బతుకుదెరువు కష్టంగా ఉంది

**మా ఉద్యోగాలు మాకు ఇవ్వండి**

**ఎస్పీఎం కార్మికుల ఆవేదన నేటి సాక్షి ప్రత్యేక కథనం**



**నేటి సాక్షి కాగజ్ నగర్ టౌన్ :** సిర్పూర్ పేపర్ మిల్ కంపెనీ పునఃప్రారంభమై ఏడేళ్లు గడుస్తున్నా మా బతుకులు మాత్రం ఇంకా చీకట్లోనే ఉన్నాయి అంటూ సిర్పూర్ పేపర్ మిల్ ( జెకె పేపర్ మిల్ ) శాశ్వత కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కార్మిక నాయకుడు విప్పులూరి శ్రీనివాస్ పత్రిక మిత్రులతో తమ గోడును వెళ్లబోసుకున్నారు. స్థానిక కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా, ఇతర రాష్ట్రాల వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై కార్మికులు మండిపడుతున్నారు. 2018లో మిల్లు తెరిచినప్పటి నుండి దాదాపు 200 మంది కార్మికులు విధులకు దూరంగానే ఉన్నారని. మెడికల్ ఎగ్జామినేషన్ పూర్తయినా నియామకాలు జరగకపోవడం శోచనీయం. అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాజమాన్యం కోర్టును ఆశ్రయించి కార్మిక సంఘాల ఎన్నికలను అడ్డుకోవడం వల్ల తమ సమస్యలను చెప్పుకునే వేదిక కూడా లేకుండా పోయిందని ఆరోపించారు. స్థానిక నాయకులు, కానీ.కార్మిక శాఖ అధికారులు కానీ.తమ బాధ్యతను విస్మరించి ప్యాకేజీలకు లొంగిపోయారని ఆయన విమర్శించారు. కుటుంబ పోషణ భారంగా మారింది. మా ఓపిక నశించింది. వెంటనే మమ్మల్ని విధుల్లోకి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఆవేదన వ్యక్తం చేసినారు మాలాంటి కార్మికులను వెంటనే విధులు తీసుకొని తగిన న్యాయం చేయాలని ఆయన కోరినారు. కార్మికులు చాలా కష్టాల్లో ఉన్నారని విప్పులూరి శ్రీనివాస్ తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజా ప్రభుత్వం రోజ్ గార్డెన్‌లో అధికారికంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం పరస్పర ప్రేమ, సోదరభావానికి ప్రతీక అని సమాజంలో ఐక్యత, సామరస్యంతో కలిసి ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నేటి సాక్షి ,మంచిర్యాల జిల్లా:** విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడారంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల ఆర్.కె. పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి కొక్కిరాల సురేఖ తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో, క్రీడా రంగంలో రాణించాలని తెలిపారు. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో సాధించాలని, ఎంచుకున్న ప్రతి రంగంలో ప్రతిభ కనబరచాలని తెలిపారు. విద్య భవిష్యత్తుకు బలమైన పునాది అని, ఏ రంగంలోనైనా రాణించడానికి విద్య ఖచ్చితంగా అవసరమని, తెలిపారు. క్రమశిక్షణ, కృషి ఉంటే విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని, పాఠశాలలు విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలవాలని తెలిపారు. విద్యార్థులు గురువుల మార్గదర్శకత్వంలో లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అతిథులు ఆసక్తిగా వీక్షించి అభినందించారు.